ప్రజాశక్తి

గురువారం 7 ఆగస్టు 2025 16 పేజీలు



తిరుపతి

చిత్తూరు

రైట్.. రైట్..!

- 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం
- జిల్లాలో 405 బస్సుల్లో అనుమతి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ఎన్నికలవేళ హామీ ఇచ్చిన ఏడాదికి మహిళల ఉచిత బస్సు ప్రయాణం ఎట్టకేలకు నెరవేరింది.. రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు గత వారం రాష్ట్ర వ్యాప్తంగా ఏ బస్సులోనైనా ఉచితంగా మహిళలు ప్రయాణించివచ్చని

చెప్పినప్పటికీ బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో షరతులు విధించారు.. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సుల్లో ప్రయాణం లేదు.. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డర్లు, మెట్రోల్లో మాత్రమే మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో 8456 బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు కల్పిస్తే.. తిరుపతి జిల్లాలో తిరుపతి, మంగళం, తిరుమల, అలిపిరి శ్రీకాళహస్తి సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు ఆర్టీసీ డిపోలలో మహిళలకు ఉచిత ప్రయాణం 405 బస్సుల్లో కల్పించనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం జగదీష్ 'ప్రజాశక్తి'కి తెలిపారు.

తిరుపతి జిల్లాలో 305 పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు ఐదు, ఎక్స్ప్రెస్ 100 బస్సుల్లో ప్రయాణం కల్పించనున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సిటీ ఆర్డినరీ సర్వీస్‌లు మాత్రం తిరుపతి సిటీలో లేకపోవడంతో ఈ ఒక్క సర్వీస్ లో ఉచిత ప్రయాణం లేదు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 15 తేదీ తెల్లవారుజామున నాలుగు గంటలకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం

2లో

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది.

3 లో

3లో

అర్హులందరికీ పట్టాలు మంజూరు చేయాలి

సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు

టీటీడీ ఉద్యోగులను వేధింపులకు గురి చేయవద్దు

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

10 లో

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం

AMMACTS

మార్గం చూపినవాడు నాయకుడు...గమ్యం చేరినవాడు సమర్థుడు....

మహిళా చైతన్యమే లక్ష్యం-సమాజ అభివృద్ధే పరమావధిగా భావించి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం (లి)", ను స్థాపించి మహిళల ఆర్థికాభివృద్ధికి పొదువులు అలవరచి వారి కుటుంబాలలో "వెలుగు"లు నింపి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు యాక్ట్, AMMACTS బ్యాంకు తదితరాలను స్థాపించిన గున్నంరెడ్డి వారి మనస్సు వెన్నుపూసనని-సమాజానికి తానో వెన్నుపూసనని భావించారు. అదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ప్రతిభకు పేదరికం అడ్డుకాకుడదని భావించి ఉత్తమ ప్రతిభ కనబరచిన పేదవిద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు సామాన్య ప్రజలకు AMMACTS ద్వారా అందిస్తున్నారు.

ప్రభుత్వం తీసుకొచ్చిన బంగారు కుటుంబాల సాకారంతో పేద ప్రజలు అభివృద్దే ధ్యేయంగా AMMACTS సంస్థ ముందుకెల్తోంది. ఇదే స్ఫూర్తితో 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న "ప్రజాశక్తి" యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.....

మీ ...

డా॥ జి.దశరథ రెడ్డి

సి.ఇ.ఓ, అమ్మ్యాక్ట్స్ - వి.కోట మండలం

చిత్తూరు జిల్లా, ఆం.ప్ర.

రాజకీయ ఘనాపాటి..
'అమర్'కు లేదు సాటి..



ప్రజాశక్తి- వి కోట: ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయ చరిత్ర పుటల్లో ప్రజల మన్ననలు పొందడం ద్వారా తమకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్న అతికొద్ది రాజకీయ కుటుంబాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన నూతనకాల్వ కుటుంబం ఒకటి. రాజకీయ చాణిక్యుడిగా ఎప్పుడూ పోటీ చేసిన విజయం సాధించే అది కొద్దిమంది నేతల్లో నూతన కాల్వ కుటుంబం తప్పక ముందు వరుసలో ఉంటుంది. సమాజసేవ, ప్రజాచైతన్యమనే లక్ష్యంతో తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పిలుపుమేరకు యుక్త వయసులో రాజకీయాల్లోకి అడుగు పెట్టి సర్పంచ్ నుండి తన రాజకీయ ప్రజాజీవితాన్ని ప్రారంభించి వివిధ పదవులను అలంకరించి వాటికి వన్నెతెచ్చి రాష్ట్ర మంత్రిస్థాయి వరకు ఎదిగిన ప్రజానాయకుడు నూతనకాల్వ అమర్నాథరెడ్డి. రాజకీయ ఉద్దండులు తండ్రి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి ప్రజాసమస్యలు పరిష్కారానికి చేసిన కృషిని తండ్రికి తగ్గ తనయుడుగా తనదైన వాగ్ధాటితో ప్రజాసమస్యలపై పోరాడేతత్వం అలవర్చుకున్నారు అమర్నాథరెడ్డి. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో తమ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాలతో పాటు జిల్లా రాజకీయాలలో తనకంటూ ఒక స్థానాన్ని సొంతం చేసుకున్నారు. సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం పోరాడుతూ పలమనేరు నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా ఎదిగి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రిగా అనేక నూతన పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడంలో వారు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ముఖ్యంగా కియా మోటర్స్ పరిశ్రమ రాష్ట్రానికి తీసుకురావడంలో వారు చేసిన కృషి మరువలేనిది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పలమనేరు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సుపరిపాలన అందిస్తున్నారు.

'ఎస్ఎల్‌వి' గోల్డెన్ సిటీతో
సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి- వి కోట: పెరుగుతున్న జనాభా, మారుతున్న కాలానికి అనుగుణంగా సామాన్య ప్రజలకు కూడా సొంత ఇల్లు ఉండాలని భావించి ప్రజల సౌకర్యం కోసం **ఎస్ఎల్‌వి గోల్డెన్ సిటీలో** తక్కువ ధరలకు ప్లాట్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు యాజమాన్యం తెలిపింది. మండల కేంద్రమైన వికోటలోని దాసర్లపల్లి సమీపంలో జాతీయ రహదారికి అనుసంధానంగా, నూతనంగా నిర్మించనున్న బైపాస్ రోడ్డుకు ఆనుకుని భారీస్థాయిలో ఈ వెంచర్ రూపొందించారు. చెన్నై - బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే కి రెండు కిలోమీటర్ల దూరంలో రామకుప్పం, శాంతిపురం మండలాల్లో కలుపుకొని నిర్మించే విమానాశ్రయంకు 10 కి.మీ దూరంలో ప్రశాంత వాతావరణంలో ఈ వెంచర్ను ఏర్పాటు చేశారు. ప్రతి ప్లాటుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 30 అడుగుల వెడల్పు సిమెంటు రోడ్లు, విద్యుత్ సౌకర్యంతో పాటు ఆహ్లాదకరమైన ఉద్యానవనం తదితర సౌకర్యాలతో వెంచర్ ప్రజలకు అందుబాటులో తెస్తున్నారు. ప్లాటు కొనేవారికి రుణసౌకర్యం కల్పించేందుకు సైతం పలు బ్యాంకర్లు ముందుకు వస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసే విధంగా తక్కువ ధరలకే ప్లాట్లు విక్రయిస్తున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎల్‌వి గోల్డెన్ సిటీ వెంచర్ యాజమాన్యం కోరుతోంది. వివరాలకు 96867 89999, 98450 80873, 94482 34334, 99801 39954 నెంబర్లను సంప్రదించాలన్నారు.

మరో నెలలోపు పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జిల్లాలో 15 ఆర్థిక కమిషన్ నిధులు, జిల్లా పరిషత్ సాధారణ నిధుల కింద తాగునీటి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్పీ కార్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశ మందిరంలో జిల్లాలోని 15 ఆర్థిక సంఘం ద్వారా వివిధ మండలాలకు వచ్చిన నిధులను, మండలాలలో వివిధ అభివృద్ధి పనులు ఎలా చేపడుతున్నారు, వివిధ మండలాలలో పనులు ఎలా జరుగుతున్నాయని వాటిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవిప్రకాష్ నాయుడు, ఎస్ఈ ఆర్డబ్ల్యుఎస్ విజయ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవోలతో, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలలో లేఔట్లలో సమస్యలు ఉన్నట్లయితే వాటిని ఎంపీడీవోలు తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో పలు అభివృద్ధి పనులకు నివేదికలు తయారు చేసి జడ్పీ సీఈవోకి సమర్పించాలని తెలిపారు. ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలలో మౌలిక వసతులు ఖచ్చితంగా ఉండాలని అందుకు సంబంధించిన శాఖ అధికారులు త్వరితగతిన నాణ్యమైన పనులు చేపట్టాలని అన్నారు. వివిధ గ్రామాలలో ఏమైనా పనులు జరగకపోతే వాటి వివరాలను జడ్పీ సీఈఓకి తెలియజేసి నివేదిక సమర్పించాలన్నారు. ఇంకో నెలలోపు పనులన్నీ పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన డేటా క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను లేఖ రూపంలో జడ్పీ సీఈఓకి అందజేయాలన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులలో రూ.146 కోట్ల అంచనాతో 204, ఆర్డబ్ల్యుఎస్ శాఖ ద్వారా తాగునీటికి సంబంధించి రూ.93.17 కోట్ల అంచనాతో 257 పనులు పెండింగ్‌లో ఉన్నాయని, నిర్దేశిత కాలంలోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు జ్ఞాన సముపార్జనపై ఆసక్తి చూపాలి : కలెక్టర్

సీతమ్స్ కళాశాలలో నేషనల్ స్పేస్ డే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నేటి వైజ్ఞానిక ప్రపంచంలో విద్యార్థులు జ్ఞాన సముపార్జనపై ఆసక్తి చూపాలనిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరులోని సీతమ్స్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ స్పేస్ డే కార్యక్రమాలు బుధ, గురువారాలు రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2023లో చంద్రయాన్- 3ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా నేషనల్ స్పేస్ డే కార్యక్రమం జరుపుకుంటున్నామని తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈకార్యక్రమంలో దాదాపు 2వేల మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేషనల్ అటామిక్ రీసెర్చ్ లాబొరేటరీ సహకారంతో విద్యార్థులకు త్వరలో 50రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతరిక్ష పరిశోధనల గురించి తెలియని అంశాలను తెలుసుకోవడానికి విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంఎఆర్ఎల్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ కుమార్ పాట్ర, షార్ జీఎం కృతివాసన్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట చలపతి, కళాశాల సెక్రటరీ బద్రి నారాయణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

8న కాణిపాకంకు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు జడ్జి రాక!

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి వి.గోపాల్ కృష్ణారావు ఈనెల 8వ తేదీ శుక్రవారం చిత్తూరు జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైకోర్టు జడ్జి ఉదయం 10గంటలకు కుటుంబ సమేతంగా శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుంటారని, అనంతరం ఆలయ గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి తీసుకుని 11.30 గంటలకు తిరుచానూరు బయల్దేరి వెళతారని కలెక్టర్ పేర్కొన్నారు.

నగరంలో మేజర్ డ్రైన్లను పరిశీలించిన కమిషనర్

నగరంలోని డ్రైన్లను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరపాలక పరిధిలోని మేజర్ మురుగునీటి కాలువలను కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ పరిశీలించారు. బుధవారం ఉదయం కమిషనర్ ఎమ్మెస్సార్ సర్కిల్, కట్టమంచి, దర్గా సర్కిల్, వినాయకపురం తదితర ప్రాంతాల్లో మేజర్ మురుగునీటి కాలువలను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా ఎమ్మెస్సార్ సర్కిల్ వద్దనున్న మేజర్ డ్రైన్ నుంచి వర్షాల సమయంలో నీరు భారీగా రోడ్డుపైకి వస్తుందని.. ఇందుకు ప్రత్యామ్నాయం చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈమేరకు దర్గా సర్కిల్ నుండి వస్తున్న మేజర్ డ్రైన్ నుంచి నీటిని మళ్లించడానికి కల్వర్ట్ నిర్మాణానికి పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, నీటి ప్రవాహానికు అడ్డులేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పి.లోకేష్, ఎంఈ వెంకట రామిరెడ్డి, డీఈ శ్రావణి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

రైట్.. రైట్..!

అమలు కానుంది.. ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే చాలు జీరో అవర్ టికెట్ కింద మహిళలకు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు.. అదేవిధంగా చేనేత కార్మికులకు జీఎస్టీ పూర్తిగా ప్రభుత్వం భరించనున్నదనే నేపథ్యంలో వెంకటగిరి, నారాయణవనం, పుత్తూరు ప్రాంతాల్లో 8వేల మంది చేనేత కార్మికులు నేతపై ఆధారపడి జీవిస్తున్నారు.. ఈ మూడు ప్రాంతాల్లో నెలకు రూ.7 కోట్ల పైగా చేనేత బిజినెస్ జరుగుతుంది.. ఆ మేరకు 18 పర్సెంట్ జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం చేనేత రంగాలపై విధిస్తుంది. ఈ మూడు ప్రాంతాల నుంచి జరిగే చేనేత వ్యాపారం ద్వారా కేంద్రానికి రూ.కోటి 26 లక్షలు జీఎస్టీ రూపంలో చెల్లిస్తున్నారు. ఇక ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది.. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాలా భాస్కర్ ప్రజాశక్తితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ విరమించడం హర్షం వ్యక్తం చేశారు.. అయితే తాము నేసే బట్టలకు గిట్టుబాటు ధరతో పాటు మార్కెట్ సౌకర్యం కల్పించాలని కూడా కోరారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు దగ్గర హోటల్‌కి లీజుకు ఇచ్చిన 25 ఎకరాల భూమిని మంత్రి మండలి రద్దు చేసుకుంది.. 2వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి ఇచ్చే ఈ హోటల్ బిజెపి నేతలు ఆందోళన ఫలితంగా ప్రభుత్వం విరమించుకున్నట్లు సమాచారం. అలాగే 2025లో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల విధివిధానాలపై కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రైతుల కష్టాలు తీరేది కనుజు వంకతోనే..

సి.రామచంద్ర నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్

ప్రజాశక్తి- వి కోట: రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కనుజువంక ప్రాజెక్టును పాలకులు విస్మరించారని మాజీ ఏఎంసి చైర్మన్ సి.రామచంద్ర నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో చేపట్టిన చెరువుల అనుసంధాన ప్రక్రియ ద్వారా వందలాది ఎకరాలు భూములు సాగులోకొచ్చాయని, దశాబ్దాల కాలంగా కాలవలు మరమ్మతులు చేపట్టకపోవడంతో మట్టితో, పిచ్చి మొక్కలతో కాలువలు పేరుకుపోయి, తూములు మూసుకుపోయాయని తెలిపారు. పలుమార్లు ఉన్నతాధికారులకు ఆయకట్టుదారులు, రైతులు ఫిర్యాదు చేసినప్పటికీ కనుజువంకకు మరమ్మతులు చేయడంలో వారు నిర్లక్ష్యం వహించడంతో చెరువులకు నీరురాక చెరువులు ఎండిపోయాయని సాగునీటి కోసం రైతులు అప్పులు చేసి బోర్లు వేసినప్పటికీ భూగర్భ జలాలు అడుగంట్టుకోవడంతో వ్యవసాయానికి నీరు లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిత్య సంచలనాల వార్తా కథనాలతో
ప్రజల పక్షంగా ఉంటూ నేడు
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి
హృదయపూర్వక శుభాకాంక్షలు.

గోడాన్ డిటి

ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు

పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - వెంకటగిరి: వెంకటగిరి మండలం, యాతలూరు, పెట్లూరు గ్రామాలలో ఏడీఏ డాక్టర్ పి.అనసూయ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, పిల్లి పెసర, పియండిఎస్ కిట్లు 50% రాయితీతో రైతులకు పంపిణీ చేశారు. అనంతరం పెట్లూరు రైతు సేవా కేంద్రం పరిధిలో రైతుల పొలాలను పరిశీలించి యాజమాన్య పద్ధతులను వివరించారు. పచ్చిరొట్ట విత్తనాల ప్రాధాన్యతను స్థానిక మండల వ్యవసాయ అధికారి డాక్టర్ పి.సుజాత రైతులకు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఏఎలు గురుబ్రహ్మం, కవిత, టివిఏస్ సంస్థ సతీష్, ఏపీసీఎన్ఎఫ్ సంహర్షత, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో పచ్చి రొట్ట ఎరువులు

ప్రజాశక్తి -ఏర్పేడు : రబీ సీజన్‌కు ముందస్తుగా పచ్చి రొట్ట విత్తనాలైన జీలుగ, నవధాన్యాల కిట్(జీలుగ, ఉలవలు, పిల్లి పెసర, కంది, అలసంద, సజ్జ, జొన్న, మొక్కజొన్న వంటి విత్తనాలు కలిపి ఉంటాయి) ఏర్పేడు మండలానికి గాను 144 క్వింటాళ్లు ఇటీవల రావడం జరిగిందని, మండల వ్యాప్తంగా ఉన్న 17 రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని, సోమవారం నుండి రైతు సేవ కేంద్రాలలో సబ్సిడీ పచ్చి రొట్ట ఎరువులను పంపిణీ చేయబడుతుందని మండల వ్యవసాయ అధికారిణి బి.సాగరిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.10 కిలోల జీలగ సంచి రూ. 612, నవధాన్యాల కిట్ 10 కిలోల సంచి రూ. 650 చొప్పున అందజేయడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సీఎంఆర్ఎఫ్ చెక్కులను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. పుత్తూరు రూరల్ మండలం, నేసనూరుకు చెందిన యస్వంత్ కృష్ణకు రు.1,50,158/-లు, విజయపురం మండలం ఆలపకం గ్రామానికి చెందిన ఎల్.ఢిల్లీ బాబుకు రు. 43,400/-లు, నింద్ర మండలం, ఐ.ఆర్. కండ్రిగకు చెందిన ఎం.నాగమ్మకు రు.1,89,078/- లు, పుత్తూరు మున్సిపాలిటీ ఆరేటమ్మ కాలనీకి చెందిన గురుస్వామి కుటుంబానికి రు.12,000/-లు మొత్తం 5 మందికి రు.6,15,828/-ల చెక్కులను అందజేశారు.

ఘనంగా గోవింద భగవత్పాదాచార్యుల వాక్యార్థసభ

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీఎస్ఆర్.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన గోవింద భగవత్పాదాచార్యుల వాక్యార్థసభ కార్యక్రమాన్ని సారస్వత అతిథులు సాధుశ్రీ భద్రేశదాస స్వామి దీప ప్రజ్వలనతో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సారస్వత అతిథులు భద్రేశదాస స్వామి విద్యార్థులనుదేశిస్తూ వాక్యార్థ సభలో అందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని కోరారు. ముఖ్య అతిథి దినేష్ పా.రసాల్ సాహిత్య అంశాల గురించి వివరించారు. ఇతర స్వామీజీలు, కంచి పరమాచార్య గురుకుల విద్యార్థులు, విశ్వవిద్యాలయం అద్వైత వేదాంత విభాగ విద్యార్థులు, ఇతర విభాగ అధ్యాపకులు, విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులుగా అద్వైత విభాగ అధ్యక్షులు గణపతి భట్, విభాగ అధ్యాపకులు సతీశ ఆచార్య, నాగరాజ భట్, మనోజ్ షిండే అంగద్, శ్రీహరి, శివరాం, ధాయ్గుడే పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మహిళా వర్సిటీ విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి - క్యాంపస్:ఈనెల 29 నుండి 31వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరగబోయే సీనియర్ అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళల, పురుషుల జట్లు ఎంపిక 3వ తేదీ శ్రీకాళహస్తి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరగగా, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీకి చెందిన క్రీడాకారిణులు ఎంపికయ్యారు. పి.యామిని-బిపిఈడి, వై తేజస్విని-ఎల్.ఎల్.బి, మాలతి-బీఫార్మసీ, చంద్రిక- బీఫార్మసీలు ఎంపికయినట్లు విశ్వవిద్యాలయ వ్యాయామ విద్య విభాగాధిపతి సారా సరోజినీ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ రజినీ అభినందించారు.

భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించండి

■ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నగరంలో ఉన్న ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం అన్నారావు కూడలి, కె.టి.రోడ్డు, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ప్రజల నుండి వచ్చిన వినతులను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల భవనాల వ్యర్థాలు ఉండడం, మురుగునీటి కాలువల్లో చెత్త ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వ్యర్థాలను తూకివాకం ప్లాంట్‌కు తరలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అనుసంధాన మార్గాల్లోని రోడ్లలో కూడా గుంతలు పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, వెంకట ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద ఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామి వారికి, వకుళమాత అమ్మవారికి, ఆనంద నిలయం, యాగశాల, విష్వక్సేనులవారికి, యోగనరసింహస్వామి వారికి, భాష్యకార్లకు, పోటు తాయారుకు, ధ్వజస్తంభం, బలిపీఠం, శ్రీభూవరాహస్వామివారికి, శ్రీ బేడి ఆంజనేయ స్వామివారికి పవిత్రమాలలు సమర్పించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ ప్రధాన అర్చకులు, డిప్యూటీ ఈవో లోకనాథం, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్పిడబ్ల్యూ జూనియర్ కళాశాలను సందర్శించిన టిటిడి చైర్మన్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి బుధవారం సందర్శించారు. కళాశాల సమగ్ర అభివృద్ధి నివేదికను జెఈఓ వీరబ్రహ్మం, డీఈవో వెంకట సునీలు, కళాశాల ప్రిన్సిపల్ డా.సి.భువనేశ్వరిలు వారికి అందించారు. గత సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 97 శాతం మెరిట్ సాధించినందున, ఈ కళాశాలలో చేరికకు సిఫార్సు లేఖలు అందుతున్నాయని, వీలైనంతవరకు ప్రతి పేద విద్యార్థులకు న్యాయం చేకూరాలని చైర్మన్ ఆదేశించారు. కళాశాల విద్యార్థులకు కావాల్సిన వసతులను ఏర్పాటు చేస్తామని, హాస్టల్ సదుపాయం పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వసతి గృహాలను, వంట గదులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి చీఫ్ పిఆర్ఓ రవి, విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ పట్టాలు మంజూరు చేయాలి

■ ఏకొల్లు గ్రామ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి-దొరవారిసత్రం:అర్హులైన ప్రతి ఒక్క కళాకారుడికి ఇంటి పట్టా మంజూరు చెయ్యాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఏకొల్లులో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకొల్లు గ్రామ పంచాయితీలో ఇప్పటి వరకు స్మశానం లేకపోవడం బాధాకరమన్నారు. స్మశాననికి స్థలం ఏర్పాటు చెయ్యాలని తహశీల్దారును కోరారు. 991-92 సంవత్సరంలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులను కళాకారులుగా గుర్తించి, వారికి ఇంటి పట్టాలు మంజూరు చెయ్యాలని కోరారు. పంచాయితీలో ఒక్కొక్క ఇంటిలో మూడు కాపురాలు వుంటున్నారని, వారి ఇబ్బందిని గుర్తించి స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ గ్రామ సభలో పాల్గొన్న తహశీల్దార్ శైల కుమారి అర్హులైన కళాకారులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని, పంచాయితీకి స్మశాన స్థలం కేటాయింపు కూడా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్లెస్సి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ శ్రీహరి రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, జానపద కళాకారులు పాల్గొన్నారు.

కచ్చితమైన కొలతలతో రేషన్ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): చౌక దుకాణాలలో కార్డుదారులకు సరుకులను ఖచ్చితమైన కొలతలతో అందించాలని ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవిగెంజిమాల సూచించారు. చంద్రగిరి మండలం, తొండవాడలో రేషన్ షాపును బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌక దుకాణాలలో ఇచ్చే 1/2 కేజీ చక్కెర ప్యాకెట్ను డీలర్లు 17 రూపాయలకే పంపిణీ చేయాలన్నారు. ప్రతినెల 15వ తేదీలోపు కచ్చితంగా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ డీలర్లపై ఏవైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శేషచల రాజు, సి.ఎస్.డి.టి సురేంద్ర, గోడౌన్ ఇంచార్జ్ ప్రసాద్, కార్డుదారులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్మార్ట్ మీటర్లును వెంటనే రద్దు చేయాలశ్రీతీ, వామ పక్ష నాయకులు డిమాండ్ చేశారు. గూడూనెఱ, 5 వార్డు సచివాలయం వద్ద బుధవారం స్మార్ట్ మీటర్లకు వ్యతి రేకంగా ధర్నా చేపట్టారు. అరుంధతీయ వాడ, అశోక్ నగర్ ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా ఇంటింటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ పంపిణీ చేశారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పెడితే వాటిని తీసి పగలగొట్టండని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి రాగానే అవే మీటర్లను పెడుతున్నారని ఎద్దేవా చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రజలపై భారం పడుతుందని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రామిరెడ్డి, అడపాల ప్రసాద్, పి.మణి, ఎంబేటి చంద్రయ్య, మధు, చంద్రమోహన్, బి.చంద్రయ్య, సీపీఐ నాయకులు శశి కుమార్, సి.వి.ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

49వ రోజూ నిరసన దీక్షలు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: రామారావుని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 49వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు వెంకటగిరి మండల జాయింట్ సెక్రెటరీ ఎన్ చిరంజీవి మాట్లాడుతూ రామారావుని వెంటనే బదిలీ చేయాలన్నారు. జి.ఓ.నెంబర్ – 36 ప్రకారం చెత్త వాహనాల డ్రైవర్లకు 24,500 ఇవ్వాలన్నారు. పిఎఫ్ పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. డైలీ వేజెస్ కార్మికులను ఆప్కాస్‌లోకి ఎక్కించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు పెంచలయ్య, సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, రమణయ్య మాధురి, శుభ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుడ అభివృద్ధికి సహకరించండి

తుడ చైర్మన్ వినతి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్‌ని, బుధవారం విజయవాడలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్‌ని సత్కరించి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం తుడాభివృద్ధిపై చర్చించారు. తుడా లేఔట్స్, శెట్టిపల్లి భూముల సమస్యను, తిరుపతికి ఐకాన్‌గా నిర్మిస్తున్న తుడా టవర్స్ వివరాలను ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో తుడా నిధులను పూర్తిగా దుర్వినియోగం చేశారని, తుడాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ స్పందిస్తూ తుడా అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

శ్రీవారి అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

ప్రజాశక్తి - తిరుమల:తిరుమల శ్రీవారి అన్న ప్రసాదం ట్రస్ట్‌కు హైదరాబాదుకు చెందిన లీలా కుమార్ వెంకట్ నారాయణ కాజా అనే భక్తుడు రూ.10లక్షలు విరాళంగా ఇచ్చారు. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరికి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. దాత లీలా కుమార్‌కు టిటిడి తరఫున అదనపు ఈఓ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీవారి సేవలో నటి రమ్యకృష్ణ

ప్రజాశక్తి - తిరుమల: బుధవారం వీఐపీ విరామ సమయంలో తిరుమల శ్రీవారిని సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్, కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర, సినీ నటి రమ్యకృష్ణలు దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు వారికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితుల ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
బి.జె.అనిల్

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ... ప్రజల పక్షాన నిలిచి నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
పి.తులసీనాథం నాయుడు
తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి నిర్వాహకులు
పుష్ప
కార్యదర్శి,
గంగవరం మండలం, పలమనేరు


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
రాజేంద్ర బాలాజీ
మండల ఎం.పి.డి.ఓ. బైరెడ్డిపల్లి
మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది

Prop: Dr. C.H. Mohan Rao
SAI ESHWAR INDANE
V.Kota - 517 424, Chittoor Dist., A.P.
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Indane
SAFE.RELIABLE.CONVENIENT
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ... ప్రజల పక్షాన నిలిచి నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ సి.హెచ్. మోహన్ రావు
సామాజికవేత్త,
వికోట మండలం, చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
పరశురాముడు
సబ్ ఇన్‌స్పెక్టర్, బైరెడ్డిపల్లి

డా॥ కె.పవన్ కుమార్,
పశువైద్య అధికారి
చౌడేపల్లి
డా॥ ఇ.దినేష్,
పశువైద్య అధికారి
పుదిపట్ల
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
డా॥ యం.వి.క్రిష్ణకాంత్
పశువైద్య అధికారి
ఈడిగపల్లి
డా॥ మనోహర్, ఎ.డి.
ప్రాంతీయ పశువైద్యాధికారి
పుంగనూరు.

నేటి నుంచి నేతన్నకు 'ఉచిత విద్యుత్' : ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం చిత్తశుద్ధితోనే పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యమని ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. చేనేతల అభ్యున్నతికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వం నేటి నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు పరచి నేతన్నలకు దన్నుగా నిలవనుందని చెప్పారు. మగ్గాలకు 200యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్‌ను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపనుందన్నారు. రూ.125 కోట్లతో అమలు పరస్తున్న ఈ పథకం ద్వారా 50వేల మగ్గాలు, 15 వేల మరమగ్గాల వారికి లబ్ధి చేకూర్చనుందన్నారు.

ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

ప్రసన్న కుమార్, యం.ఆర్.ఓ
బైరెడ్డిపల్లి మండలం
మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది
వి.ఆర్.ఓలు, వి.ఆర్.ఎలు, బైరెడ్డిపల్లి మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి, అవినీతిపరుల గుండెల్లో నిద్రించి, సమాజ చైతన్యమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు
ఎ.పి.ఓ

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

నాగభూషనం రెడ్డి
వై.యస్.ఆర్.సి.పి. మండల అధ్యక్షులు, చౌడేపల్లి మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
వి. జగన్ మోహన్ నాయుడు, డి.ఇ. పి.ఆర్.
పుంగనూరు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మిక, కర్షక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
ప్రాజెక్ట్ ఆఫీసర్
ప్రజాశక్తి - శ్రేయోభిలాషి
పుంగనూరు

ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
మీ.......
వి.క్రిష్ణప్ప, ఎ.పి.యం.
సిసిలు, వెలుగు, సంఘమిత్ర, పుంగనూరు

శివయ్య సేవలో సిక్కిం సీఎం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయానికి సిక్కిం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ బుధవారం విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా రాహు-కేతు సర్ప దోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తదనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేత పండితులు ఆశీర్వచనాలు పలికి, ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్ర హోమ్ మినిస్టర్ పరమేశ్వర, ఎమ్మెల్సీ రామోజీ గౌడ కుటుంబ సమేతంగా ముక్కంటిని దర్శించుకున్నారు. వీరికి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు దర్శన ఏర్పాట్లు చేశారు.

మా బడి మాకు కావాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మా బడి మాకు యధావిధిగా కావాలని శ్రీకాళహస్తి మండలంలోని వేడాం పెద్ద మిట్టకండ్రిగ గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలీనం పేరిట వేడాం పెద్ద మిట్టకండ్రిగ ప్రాథమిక పాఠశాలను మూసి వేయడంపై స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద గ్రామస్తులు నిరసన తెలిపారు. విలీనానికి తాము వ్యతిరేకమనీ, దానివల్ల మా పిల్లలు చదువులకు దూరమవుతారని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎందుకు మొండిగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ స్పందించి వేడాం పెద్ద మిట్టకండ్రిగ పాఠశాలకు ప్రత్యేక అనుమతులు ఇచ్చి యధావిధిగా కొనసాగించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంఈఓ భువనేశ్వరికి వినతిపత్రం అందజేశారు.

శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా భవాని ప్రసాద్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా భవాని ప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది. బుధవారం రాష్ట్ర ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో ఎక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న గిరి కుమార్ పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో ఇన్చార్జిని నియమించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకాళహస్తి మున్సిపాలిటీకి రెగ్యులర్ కమిషనర్ ను నియమించింది.

చవితి మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసుల శాఖల నుండి అనుమతి తీసుకోవాలని బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య, సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథనాయుడు, ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు. బుధవారం వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి మండపాలు ఏర్పాటుపై ప్రభుత్వ నిబంధనలను గురించి ముందుస్తు హెచ్చరిక హెచ్చరికలు జారీ చేశారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, డి.ఆర్.డబ్ల్యూ కళాశాలలో రోటరీ క్లబ్, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ సహకారంతో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం దంత వైద్యశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు, వైస్ ప్రిన్సిపాల్ గాయత్రి, కళాశాల సిబ్బంది, డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు తగిలిన బిఎస్ఎన్ఎల్ సిగ్నల్

■ ఫలించిన ఎంపీ మద్దెల గురుమూర్తి కృషి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి పార్లమెంటు పరిధి, గూడూరు నియోజకవర్గం, పూడిరాయదొరువు, సూళ్ళూరుపేట నియోజకవర్గం ఇరకం దీవిలో ఎట్టకేలకు బిఎస్ఎన్ఎల్ 4జి టవర్ల ఏర్పాటుకు అడ్డంకులు తొలగాయి. తీర ప్రాంత గ్రామాలైన పూడిరాయ దొరువు, ఇరకం దీవిలో సెల్ ఫోన్ సిగ్నల్ సరిగా లేక అత్యవసర సమయాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలని అక్కడ పర్యటించిన సమయంలో స్థానికుల ద్వారా ఎంపీ గురుమూర్తి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఎంపీ గురుమూర్తి బిఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల గ్రామాల్లో 4జి టవర్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, పూడిరాయ దొరువు, ఇరకం దీవి గ్రామాలను కూడా ఆ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయాలని కోరడం జరిగింది. టవర్ల ఏర్పాటుకు బిఎస్ఎన్ఎల్ అంగీకారం తెలిపినా ఈ రెండు ప్రాంతాలు ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో ఉండటంతో, అటవీ శాఖ అనుమతులు అవసరమయ్యాయి. ఇది టవర్ల ఏర్పాటుకు ప్రధాన అడ్డంకిగా మారింది. తదుపరి తిరుపతి ఎంపి కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో అటవీ శాఖ అనుమతులు, పూడిరాయదొరువు టవర్ కోసం విద్యుత్ కనెక్షన్ ఏర్పాటులో సమస్యలని బిఎస్ఎన్ఎల్ అధికారులు ఎంపీకి వివరించారు. స్పందించిన ఎంపి గురుమూర్తి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సదరు శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. అటవీ శాఖ అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేంద్ర సింగ్‌కి లేఖ రాశారు. కాగా శాఖా పరమైన అనుమతులు మంజూరు చేస్తూ అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపి గురుమూర్తి తెలిపారు. టవర్ల నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో త్వరలోనే ఈ గ్రామాలకు నాణ్యమైన మొబైల్ నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి రానున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా శక్తి టీం సమన్వయంతో శ్రీ వత్సల్ గురుకుల విద్యాలయంలో "గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ సీఐ శ్రీ థమీమ్ మహమ్మద్ ప్రధాన అతిథిగా హాజరై చిన్నారులకు మోటివేషన్ ప్రసంగం చేశారు. వారు మంచి, చెడు స్పర్శల మధ్య తేడా తెలుసుకోవడం, తాము ఎలా రక్షించుకోవాలో, విద్య ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఏఎస్ఐ గిరిజ బృందం కార్యక్రమంలో పాల్గొని, పిల్లలకు సున్నితంగా మంచి, చెడు స్పర్శల గురించి వివరించారు. బాలికలతో ప్రత్యేకంగా మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా తల్లిదండ్రులు లేదా గురువులకు చెప్పాలని పేర్కొన్నారు. వారి మాటలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏ.వి. కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ దుర్గారావు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీకాం డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి, అన్నమయ్య సర్కిల్లోని సీకాం డిగ్రీ కళాశాల మరో మైలురాయిని దాటింది. కళాశాలకు అటానమస్ హోదా లభించిందని కళాశాల ఛైర్మన్ డాక్టర్ సురేంద్రనాథెడ్డి తెలిపారు. ఇటవలీ నాక్ బీ ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించామని, అటానమస్ కోసం దరఖాస్తు చేసుకోగా యూజీసీ కళాశాలలో విద్యా నాణ్యతా ప్రమాణాలను, మౌళిక వసతులను పరిశీలించి స్వయంప్రతిపత్తి హోదా కల్పించిందన్నారు. తిరుపతిలో అటానమస్ హోదా పొందిన తొలి డిగ్రీ కళాశాలగా గుర్తింపు పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలపడమే సంస్థ లక్ష్యమని, ప్రతి ఏటా పేరొందిన అంతర్జాతీయ సంస్థలు క్యాంప్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతోందన్నారు. కళాశాలలో విద్యానభ్యసించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలలో ఉండటం కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ స్థాయికి చేరుకోవడం కోసం శ్రమించిన బోధన, బోధనేతర సిబ్బందికి అధ్యక్షులు జయలక్ష్మి, డైరెక్టర్ ప్రణీత్ అభినందనలు తెలిపారు.

సంస్కృత వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : సంస్కృత వారోత్సవంతో సంస్కృతభాషాభివృద్ధి అని స్వామి భద్రేశదాసు పేర్కొన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృత వారోత్సవ ప్రారంభోత్సవాన్ని విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభాభవనంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీస్వామి నారాయణ సంప్రదాయ అక్షరపురోషోత్త ధామం న్యూఢిల్లీ అధ్యక్షులు స్వామిభద్రేశదాసు వారి అనుగ్రహ భాషణంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజానికి సంస్కృతం దిక్సూచి అని వివరించారు. ముఖ్యాతిథి ఇఖ్దికా ఉపకులపతి డా.పాతూరి నాగరాజు విచ్చేసి ముఖ్యాతిథి భాషణం చేశారు. రాష్ట్రపతి సమ్మాన గ్రహీత, సాహిత్య శాస్త్ర విశారదులు ప్రొ.కొంపెల్ల రామసూర్యనారాయణ సంస్కృత భాష ఔన్నత్యాన్ని వర్ణించారు. విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొ.క్రిష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత వారోత్సవ కార్యక్రమం ద్వారా సంస్కృతాన్ని ప్రజానీకానికి మరింత చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని వివరించారు. రిజిస్ట్రార్ శ్రీ,కె.వెంకటనారాయణ రావు మాట్లాడుతూ సంస్కృతం ద్వారా సంస్కృతి వస్తుందని, ఉత్తమ సంస్కారులుగా తీర్చిదిద్దేది సంస్కృతమని వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, వాగ్వర్థినీ పరిషద్ కో-ఆర్డినేటర్స్ డా.భారతభూషణ రథ్, డా.ప్రదీప్ కుమార్ బాగ్, అడిషనల్ కో-ఆర్డినేటర్ డా.ఉదయన హెగ్డే, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేదురుమల్లితో ఆదిమూలపు సురేష్ భేటీ

ప్రజాశక్తి - వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో నెల్లూరులోని నేదురుమల్లి నివాసంలో బుధవారం మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన నివాసానికి వచ్చిన మాజీ మంత్రిని శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో వైసిపి పటిష్టత పై పలు అంశాలను చర్చించారు. అంతకముందు అక్రమ మైనింగ్ కేసులో అరెస్ట్ అయిన కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు జైలులో జరిగిన ములాఖాత్ కు మాజీమంత్రి ఆదిమూలపు సురేష్‌తో కలిసి నేదురుమల్లి హాజరయ్యారు.

విద్యతోపాటు క్రీడలూ అవసరమే

ప్రజాశక్తి - రామచంద్రపురం(చంద్రగిరి): పాఠశాలల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా నేర్పాలని తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్ పేర్కొన్నారు. చంద్రగిరి మండలంలోని శ్రీ పద్మావతి బాలికలు ఉన్నత పాఠశాలలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భవిత పాఠశాలను, పీఎం శ్రీ పాఠశాలలోని సదుపాయాలను, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అధికారులు సుధాకర్ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిణి ఎస్ లలిత కుమారి,ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఎంఎస్ జిల్లా అధ్యక్షులుగా సతీష్ కుమార్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: భారతీయ మజ్దూర్ సంఘం (బిఎంఎస్) తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సీనప్ప చేతుల మీదుగా ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. స్థానిక గాంధీ రోడ్‌లోని ఆ సంగం కార్యాలయంలో ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల ప్రశ్నించే గొంతు బిఎంఎస్ అన్నారు. తనను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ కార్మికుల కష్టనష్టాలపై నిరంతరం పోరాటాలు చేయడంతో పాటు సంఘం బలోపేతానికి సైనికుల్లా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా నూతన కమిటీ సభ్యులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

నూతన తరగతి గదులు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విద్యావిభాగంలో బుధవారం విసి ఆచార్య ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తిచే రెండు అత్యాధునిక తరగతి గదులను ప్రారంభించారు. నూతనంగా విభాగంలో ప్రవేశించిన ఐ.టెప్, బి.ఇడి, ఎమ్.ఇడి మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లతా, విభాగాధ్యక్షురాలు ప్రొ.కె.కాదాంబిని, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, విభాగాధ్యాపక సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐ గోపికి అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తి వన్ టౌన్ సీఐ గా విధులు నిర్వర్తిస్తున్న గోపికి జిల్లా ఎస్పీ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన్ను శ్రీకాళహస్తి రూరల్ మండల ఇన్చార్జి సీఐగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వన్ టౌన్ సిఐగా గోపి బాధ్యతలు చేపట్టి ఈ నెల 11వ తేదీ నాటికి సరిగ్గా ఏడాది పూర్తి కానుంది. ఈ ఏడాది కాలంలో ఆయన సమర్ధవంతమైన పోలీసు అధికారిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు జిల్లా ఎస్పీ అదనపు బాధ్యతలు అప్పగించడం గమనార్హం.

మున్సిపల్ దుకాణాల అద్దె బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - నాయుడుపేట:నాయుడుపేట పట్టణంలోని మున్సిపల్ దుకాణల అద్దె బకాయిలను తక్షణమే చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ ఎం.ఉరుకుందమ్మ కోరారు. బుధవారం కమీషనర్ ఫజులుల్లా ఆదేశాల మేరకు పట్టణంలోని బకాయి ఉన్న మున్సిపల్ దుకాణాలను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె దుకాణ లీజుదారులతో బకాయిల చెల్లింపుపై చర్చించారు. ఒక నెల బకాయి ఉంటే తాము ఒత్తిడి తీసుకురామని, నెలల పాటు అద్దె పెండింగ్ ఉంటే ఏలా అని ప్రశ్నించారు. వారం లోపు బకాయి ఉన్న అద్దెలు చెల్లించాలని, లేనిపక్షంలో దుకాణలకు తాళాలు వేస్తామని హెచ్చరించారు. మేనేజర్ వెంట బిల్ కలెక్టర్లు గాయిత్రి, ప్రసాద్,శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పరశురామేశ్వరుడి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-ఏర్పేడు: గుడిమల్లం పరుశురామేశ్వరుని ఆలయంలో తిరుపతి దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఫణిరాజా సేన, ఏర్పేడు ట్రైనీ ఎస్సై, కార్య నిర్వహణ అధికారి రామచంద్రారెడ్డిల సారథ్యంలో బుధవారం పరకామణి లెక్కింపు జరిగింది. గత 50 రోజులకు హుండీ ఆదాయం రూ. 3,48,126 వచ్చినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో కోప్పేడు బైపాస్ రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కోప్పేడు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఎగుడు దిగుడుగా ఉన్న బైపాస్ రోడ్డును నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చొరవతో మరమ్మత్తులు చేపట్టారు. అధికారులు బుధవారం మరమ్మత్తులు చేశారు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

నూతన ఎస్సైగా బలరాం

ప్రజాశక్తి - తొట్టంబేడు:మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బలరాం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రామాంజనేయులు వి.ఆర్‌కు బదిలీ కావడం జరిగింది. నూతన ఎస్సై బలరాం మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిఘ ఉంచడం జరుగుతుందని, చోరీల నియంత్రణకు, పేకాట, కోడి పందాలు తదితరాల నియంత్రణపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడమే తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సురేష్ కుటుంబానికి ఆర్‌కె.రోజా ఆర్థికసాయం

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : రూరల్ మండలం, పరమేశ్వర మంగళం, దళితవాడలో ఇటీవలి అకాల మరణం చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సురేష్ (చెంగారెడ్డి) కర్మక్రియల కార్యక్ర మానికి మాజీ మంత్రి ఆర్ కె రోజా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్ యాదవ్, వినోద్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

గజ వాహనంపై ద్రౌపది దేవి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలో శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గజ వాహనంపై అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణ వీధులంతా నారికేళ, కర్పూరనిరాజనాలతో భక్తుల పూజలతో మోగిపోయింది. ఉదయం మంచినీళ్ల గుంట నుండి గేరిగ ఊరేగింపుతో ఆలయంలో అభిషేకం, విశేష అలంకరణతో ప్రత్యేక దర్శనం భక్తులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం మహాభారత హరికథ గానం, భరతనాట్యం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గజ వాహన ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఉదయం ఏకాంత సేవ, కేసీ మధు కుటుంబ సభ్యులు నిర్వహించారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాల వైభవాన్ని ఆస్వాదించారు.

అప్సా 2025 వార్షిక కాన్ఫరెన్స్

■ వైద్య విధానంలో మార్పులకనుగుణంగా చికిత్సలు: డాక్టర్ ప్రేమానంద్

కాన్ఫరెన్స్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ప్రేమానంద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):నేడు వైద్య విధానంలో వస్తున్న మార్పులను అనుసయించి రోగులకు చికిత్స అందించాలని ప్రముఖ పల్మనాలజీ నిపుణులు డాక్టర్ ప్రేమానంద్ తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసోసియేషన్ ఆఫ్ పలమనాలజిస్ట్ ఆఫ్ సీమాంధ్ర (అప్సా) 6వ వార్షిక కాన్ఫరెన్స్‌ను తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఆశా కన్వెన్షన్ సెంటర్‌లో ఈనెల 9,10 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ వార్షిక కాన్ఫరెన్స్‌లో పల్మనాలజీ విభాగంలో కొత్తగా వచ్చే వారిలో నూతన వరవడితో కూడిన ఆలోచనలను మరింతగా ప్రోత్సహించడానికి, నూతన వైద్య విధానం పల్మనాలజీ విభాగానికి సంబంధించి పరిశోధనలను పెంపొందించడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఎంపిక చేసి వారికి నగదు బహుమతిని అందించను న్నమన్నారు. 8వ తేదీ ఎస్వీ మెడికల్ కళాశాలలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామన్నారు. అప్సా రాబోయే రోజుల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలతో పాటుగా ప్రభుత్వానికి పల్మనాలజీ విభాగానికి సంబంధించి పలు సూచనలు చేయనున్నామన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకంతో ఇప్పటికే టీబి చాలావరకు తగ్గుముఖం పట్టిందన్నారు. ఈ సందర్భంగా వార్షిక కాన్ఫరెన్స్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాన్ఫరెన్స్ సెక్రటరీ సుబ్బారావు, యంగ్ సైంటిస్ట్ అవార్డు గ్రహీత డాక్టర్ భరత్ పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక కార్యక్రమం బుధవారం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్, సీనియర్స్ జిల్లా జట్లను ఎంపిక చేశారు. టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి, ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్, కోలా విశాలాక్షి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సబ్ జూనియర్స్ బాలురు జట్టు:

లక్ష్మీనరసింహారెడ్డి(నగరి),హేమంత్ (శ్రీకాళ హస్తి), రక్షణ్(నగరి), దర్శన్ (శ్రీకాళహస్తి) దిలీప్ (శ్రీకాళహస్తి) భరత్ (శ్రీకాళహస్తి) జంబాడ నికాష్ (నాగరాజు కుప్పం మహమ్మద్ హుస్సేన్ (పీలేరు)

సబ్ జూనియర్ బాలికల జట్టు: ప్రశాంతి (శ్రీకాళహస్తి) టీ జోష్ణ (నాగరాజు కుప్పం) నాగలక్ష్మి (నగిరి) భానుప్రియ (తిరుపతి) జూలీ (జంబాడ)దుర్గ (తిరుపతి) కల్పన (జంబాడ) శ్రీలక్ష్మి (మదనపల్లి) నిహారిక (మదనపల్లి) లక్ష్మీ ప్రియ (శ్రీకాళహస్తి).

సీనియర్ ఉమెన్ :స్వర్ణలత (శ్రీకాళహస్తి) స్వప్న (శ్రీకాళహస్తి) మమత (నగరి) తేజు (మహిళ యూనివర్సిటీ తిరుపతి) రమ్య (శ్రీకాళహస్తి) ఉషారాణి (పీలేరు) ఉమా (శ్రీకాళహస్తి) గీతిక (శ్రీకాళహస్తి) విమల (విజయపురం) చంద్రిక (మహిళా యూనివర్సిటీ) రిత్విక (శ్రీకాళహస్తి) డిష్మిత (శ్రీకాళహస్తి) ఆర్ లక్ష్మి (శ్రీకాళహస్తి) యామిని (మహిళ యూనివర్సిటీ తిరుపతి) మాలతి (మహిళ యూనివర్సిటీ తిరుపతి).

సీనియర్ పురుషుల జట్టు:రాజేష్ (పీలేరు) మనోజ్ కుమార్ రెడ్డి (పీలేరు) తేజేష్ (నగిరి) ఇక్బాజ్ (నగరి) విష్ణువర్ధన్ (పీలేరు) పవన్ కుమార్ (మదనపల్లి) వెంకట్ (శ్రీకాళహస్తి) బి మనోజ్ కుమార్ (ఎర్రవారిపాలెం) తరుణ్ (శ్రీకాళహస్తి) క్రాంతి కుమార్ (శ్రీకాళహస్తి)లను ఎంపిక చేశారు.

అన్నదాత సుఖీభవకు పేర్లు నమోదు చేసుకోవాలి

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అధికారులు

ప్రజాశక్తి - నాయుడుపేట: అన్నదాత సుఖీభవ పథకంలో నగదు జమకాని రైతులు తమ పేర్లను ఆధార్ నంబర్ సీడింగ్ చేసుకోవాలని నాయుడుపేట మండలం సహాయ వ్యవసాయ సంచాలకులు నాగార్జునసాగర్ తెలియజేశారు. బుధవారం నాయుడుపేట మండలంలోని కాపులూరు, కూచివాడ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ జాయింట్ ఎల్పీఎంలను తొలగించుకుని వ్యవసాయ సహాయకులను కలిసి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. నాయుడుపేట మండల వ్యవసాయ అధికారి జోగి గణేష్ మాట్లాడుతూ కె ఎన్ ఎం 1688, ఎం టి ఓ 1010 రకాల వరి సాగులో కాండం ఎండు తెగులు ఉధృతంగా ఉందన్నారు. దానిని నివారించేందుకు వాలిడా మైసిన్ పురుగుమందును ఒక లీటరు నీటిలో 2.5 మిల్లీ లీటర్ల ను కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు చెంగల్ రాజు,భావన పలువురు రైతులు పాల్గొన్నారు.

తిరుమల ఘాట్‌లో తృటిలో తప్పిన ప్రమాదం

బస్సు కిందకు దూసుకెళ్లిన స్కూటీ, వాహన చోదకుడు

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ వెస్పా స్కూటీ స్కిడ్ అయ్యి ఆర్టీసీ బస్సు కిందికి దూసుకెళ్లింది. వెంటనే అప్రమత్తమైన ఆర్టీసీ డ్రైవర్ బ్రేక్ వేశాడు. ద్విచక్ర వాహనదారుడు రెప్పపాటులో స్కూటీపై నుంచి కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం తిరుమల నుండి తిరుపతి దిగువ మార్గంలో జరిగింది. ఘాట్‌పై మలుపు దగ్గర స్కూటీ వాహనదారుడికి అవగాహన లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ఆర్టీసీ డ్రైవర్ తెలుపగా, లేదు లేదు.. బస్సు డ్రైవర్‌దే తప్పని ద్విచక్ర వాహనదారుడు వాగ్వాదానికి దిగాడు. దీంతో ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. భక్తులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, విజిలెన్స్ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సు, స్కూటీని పక్కకు తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకపోవడంతో బస్సులో ఉన్న భక్తులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

కత్తితో బెదిరించి మహిళపై అత్యాచారం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: వివాహితను ఓ కామాంధుడు కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుచానూరు పోలీసుల కథనం మేరకు 7 నెలల క్రితం వివాహం అయిన ఓ మహిళ కుటుంబంతో కలిసి దామినేడు ఇందిరమ్మ గృహాల్లో నివసిస్తోంది. పక్క ఫ్లాట్లో ఉంటున్న మణి అనే వ్యక్తి ఆమెపై కన్నేసాడు. ఇంటిలో ఒంటరిగా ఉంటున్న విషయం గమనించి, రెండు రోజుల క్రితం ఆమె ఇంట్లోకి ప్రవేశించి కత్తితో మహిళను బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం కుటుంబ సభ్యులకు మంగళవారం బాధితురాలు తెలుపగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ నిందితుడిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తిరుచానూరు పోలీసులు వెల్లడించారు. పోలీసుల కథనం మేరకు తిరుచానూరు పంచాయతీ పరిధిలోని నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారి పక్కనున్న దామినేడు నివాసాల వద్ద గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసులకు అందిన రహస్య సమాచారం మేరకు, తనిఖీలు చేపట్టారు. తమిళనాడుకు చెందిన మణి, భరత్ వద్ద 1.5 కేజీల గంజాయి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇరువురు గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు విచారణలో వెల్లడయింది. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల అదుపులో మత్తు ఇంజక్షన్లు తీసుకుంటున్న యువకులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : రహస్యంగా చెట్ల పొదల మధ్య మత్తు ఇంజక్షన్లు వినియోగిస్తున్న ఆరుగురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు ఎంఆర్ పల్లి పోలీసులు తెలిపారు. తిరుపతి రూరల్ సీఐ కథనం మేరకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించేందుకు ఆకాశమార్గంలో డ్రోన్ కెమెరాతో బీట్ నిర్వహిస్తున్నామన్నారు. ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరాగిపెట్టెడ, వాణి నగర్ తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా ద్వారాతో నిఘా పెట్టామని, మంగళవారం నిఘా కెమెరాలకు వాణి నగర్ సమీపంలోని నిర్మానుష్యంగా ఉన్న చెట్లు, పొదల మధ్య ఆరుగురు యువకులు కూర్చున్న దృశ్యాన్ని డ్రోన్ కెమెరాతో పసి గట్టామన్నారు. ఆరుగురు యువకులు చెట్ల మధ్య నిర్మానుష్య ప్రదేశంలో ఎందుకు కూర్చున్నారు, అనే అనుమానంతో, డ్రోన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఆ ప్రదేశానికి వెళ్లి అక్కడ, పరిస్థితులు పరిశీలించారని వెల్లడించారు. ఆరుగురు యువకులు మత్తు ఇంజక్షన్లు చేతికి ఎక్కించుకుంటున్నట్లు గుర్తించి, వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు ఈ ఇంజక్షన్ ఎక్కడ నుంచి వచ్చాయి? ఎవరు ఇచ్చారు? ఈ చర్యల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? అనే కోణంలో విచారణ చేపట్టి, కేసు నమోదు చేశారు. ఆరుగురు యువకుల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.

వయసులో చిన్న.. సహాయంలో మిన్న.. మధన్న

ప్రజాశక్తి- వీకోట : స్వార్థం ఎరుగని మనిషిగా విలువలకు నిలువుటద్దంగా.. నీతి నిజాయితీకి మంచికి మారుపేరుగా నిలుస్తున్న ఆదర్శప్రాయుడు మధన్న **(జివిఎస్.మధు)** అన్నది సామాన్య ప్రజల విశ్వాసం. వయస్సులో చిన్నవాడైన సహాయం చేయడంలో మిన్నగా ఉంటాడన్నది పట్టణ ప్రజల నమ్మకం. మాజీ సర్పంచ్ అరుణ, సుబ్రహ్మణ్యంల కుమారుడిగా వ్యాపారవేత్తగా ఎందరికో ఉపాధిని కల్పిస్తు మండల ప్రజలకు సుపరిచితులు. సంపదకంటే ధర్మం ముఖ్యమని దీనివల్ల విజయంతో పాటు పుణ్య కర్మల ఫలాలు లభిస్తాయని నమ్మే కుటుంబం వారిది. తమ సంపాదనలో నలుగురికి సహాయం చేయాలన్న ఆలోచనలతో పలుసేవ, ధార్మిక సంఘాలకు ఇతోధికంగా సహాయ సహకారాలు అందిస్తుంటారన్నది మండలంలో ప్రతి ఒక్కరికి తెలిసిన సత్యం. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన బంగారు కుటుంబాల సాఫల్యంలో మార్గదర్శకుడై నిరుపేదలకు సహాయ సహకారం అందించి వారి ఆకలి తీర్చే గొప్ప మనసున్న మనిషిగా ముందుకెళుతున్నారు. వీరి ఆశయాలు ఇలాగే కొనసాగి ఎంతోమందికి తోడ్పాటు అందించాలని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.



విలక్షణమే 'అమ్యాక్స్' విశిష్టత

మహిళల ఆర్థిక శక్తికి స్ఫూర్తి ప్రధాత డాక్టర్ జి.దశరథ రెడ్డి

ప్రజాశక్తి- వీకోట: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు బాగుపడతాయని వారికి పొదుపులను అలవర్చి వారిలో ఆర్థిక చైతన్యాన్ని నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ జి.దశరధరెడ్డి. అడగందే అమ్మయినా పెట్టదు కానీ బాధలలో ఉన్న వారికి ఎలాంటి లాభాపేక్షా లేకుండా తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు ఆయన. 1988లో వీకోట కేంద్రంగా అమ్యాక్స్ మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘంను స్థాపించారు. రైతన్నలు బాగు పడినప్పుడే దేశం బాగుపడుతుందని భావించి తమ సంస్థ ద్వారా రైతుల అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ నీటి నిల్వలకు విరివిగా చెక్ డ్యాంల నిర్మాణాన్ని చేపట్టారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో గిరిజన సహకార సంఘం ద్వారా అటవీ ఫలసాయం సేకరణకు సంస్థ ద్వారా విశేషంగా కృషి చేశారు. మార్గం చూపినవాడు నాయకుడు.. గమ్యం చేరిన వాడు సమర్థుడు అన్న నానుడికి నిలువెత్తు నిదర్శనం ప్రముఖ సంఘ సేవకులు జీఎన్.రెడ్డిని తన గురువుగా భావించి వారి స్ఫూర్తితో తమ సేవలను తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు విస్తరించారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళ్లేందుకు తోడ్పాటు అందిస్తూనే పేదవిద్యార్థులకు స్కాలర్షిప్‌లు అందిస్తూ, ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మినరల్ వాటర్‌తో పాటు ఇతర సదుపాయాలు కల్పిస్తూ విశేషంగా తన సేవలను సహకారాన్ని అందిస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తమ సంస్థ ద్వారా విశేష సహాయ సహకారాలు అందించి తన మంచి మనసు చాటుకున్నారు. లాభాపేక్ష లేకుండా పేదలందరికీ మంచినీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందిస్తున్నారు. ఆకలితో ఉన్న కడుపును.. ఖాళీగా ఉన్న జేబును.. కష్టసుఖాలను ఎదుర్కొని శ్రమతో అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదిగినా ప్రజల కోసం ఇంకా ఏదో చేయాలన్న తపనతో నిరంతరం శ్రమిస్తున్న శ్రమజీవి దశరధ రెడ్డి. లయన్స్ క్లబ్‌లో సభ్యులుగా చేరి వారి అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్న శ్రమజీవి ఆయన. మరిన్ని సేవా కార్యక్రమాలతో పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తూ ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
జాతీయగ్రామీణ ఉపాధిహామీ సిబ్బంది
మరియు ఎ.పి.ఓ
సదుం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది
మరియు యం.పి.డి.ఓ
సోమల మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
విద్యుత్‌శాఖ సిబ్బంది
M. MAHENDRA REDDY
A.E.
APSPDCL, Somala Mandal, Chittoor

ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
చల్లా రామచంద్రా రెడ్డి
పుంగనూరు నియోజకవర్గ
టిడిపి ఇన్‌ఛార్జి
సి. సుబ్రమణ్యం నాయుడు
సోమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
కందూరు, సోమల (మం),
పుంగనూరు నియోజకవర్గం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
వెలుగు సిబ్బంది మరియు సంఘమిత్రలు
కె.మునిరత్నం, సి.సి., నంజంపేట క్లస్టర్
యం.వాహిద్ బాషా, సి.సి., కందూరు క్లస్టర్
బి. గంగోజీ, సి.సి., సోమల క్లస్టర్
బి. పాండు, సి.సి., పెద్ద ఉప్పరపల్లె క్లస్టర్
డి.శివ, ఎ.పి.యం.
సోమల మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పుంగనూరు
మెప్మా కార్యాలయం

పచ్చిరొట్ట ఎరువుల వాడకం శ్రేయస్కరం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం, కాటూరులో పీఎంఆర్కేవివై పథకం కింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే బుధవారం రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ, పచ్చిరొట్ట ఎరువుల వాడకం భూమికి శ్రేయస్కరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్ కండ్రిగ మండల వ్యవసాయ అధికారి షణ్ముగం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, లావణ్య, జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవిప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అటవీ శాఖాధికారిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖాధికారిని బుధవారం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో సమస్యలు, తీర ప్రాంతాల్లో రోడ్డు వేయుటకు అటవీ శాఖ పరిధి కింద వచ్చే వాటికి అనుమతులివ్వాలని కోరారు.

గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరును జిల్లాగా చేయాలని, లేదా నెల్లూరు జిల్లాలో కలపాలని, క్రీడాకారులు, వాకర్స్ బుధవారం ర్యాలీగా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చిందని, ఆ హామీ అమలు చేయాలని కోరారు. శాసన సభలో ఎమ్మెల్యే ఈ విషయం లేవనెత్తగా మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారన్నారు. గూడూరులో ప్రధానంగా రైల్వే డివిజన్, రెవెన్యూ డివిజన్, నిమ్మకాయల వ్యాపారాలు ఉన్నాయని, చిల్లకూరు మండలం పారిశ్రామిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. గూడూరును జిల్లా కేంద్రంగా చేసినట్లయితే ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, సాధారణ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, పీవీకే శర్మ, సుమన్ రెడ్డి, కోటేశ్వరరావు, మస్తాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి పాఠశాలకు రావాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు సూచించారు. బుధవారం పుత్తూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పుత్తూరు డివిజన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉప విద్యాశాఖ అధికారి మహేశ్వర, ప్రధానోపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతిలో 100 శాతం రిజల్ట్ తెప్పించాలన్నారు. మోడల్ ప్రైమరీ స్కూళ్లలో ఎన్రోల్మెంట్ పెంచేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు చంగల్ రాజు పాల్గొన్నారు.

అడ్మిషన్ పొందిన వారికి హాస్టల్ వసతి కల్పించాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: టీటీడీ అనుబంధ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పద్మావతి జూనియర్ కళాశాల ఎదుట బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొంది రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు వారికి హాస్టల్ పరిస్థితి కల్పించకపోవడంతో, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాయలసీమ ప్రాంతం వివిధ జిల్లాల నుంచి రావడం వలన బయట ప్రైవేట్ హాస్టల్లో ఉండలేక, ఫీజులు చెల్లించలేక టీసీలు తీసుకొని వెనక్కి వెళ్ళిపోతున్నా టీటీడీ యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వెంటనే వారికి వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు శివ, కేవై రాజా, బలరార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 చిత్రం ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుందని, ఈ నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో వెయ్యి నుండి 2 వేల బైకులతో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడి నుండి సంధ్య థియేటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తిరుపతి జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ క్లబ్ అధ్యక్షులు కిరీటి తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూ. ఎన్టీఆర్ నటించిన వార్ 2 చిత్రం ప్రేక్షకులను అలరించి మంచి ఆదరణతో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

టీటీడీ ఉద్యోగులను వేధింపులకు గురి చేయొద్దు

■ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: టీటీడీలో గత కొద్ది కాలంగా ఉద్యోగులను యాజమాన్యం వేధింపులకు గురిచేస్తోందని, ఈ వైఖరిని తక్షణం మానుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో టీటీడీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడంలో అత్యుత్సాహాన్ని చూపుతున్న టీటీడీ, వారి సమస్యలను పరిష్కరించడంలో మాత్రం బాధ్యతా రాహిత్యంగా ఉందని ఆరోపించారు. పర్మినెంట్ ఉద్యోగులు 15 వేల మంది ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 6000 మంది ఉన్నారని, సుమారు 8500 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతున్నా, ఉద్యోగుల సంఖ్య కుదించుకుపోవడం దారుణమన్నారు. గత పదేళ్లలో భక్తులు వేల నుంచి లక్షల మందికి పెరిగారని గుర్తు చేశారు. కాటేజీలు, గెస్ట్ హౌస్‌లు, రోడ్లు, భవనాలు, కార్యాలయాలు, పార్కులు, విద్యాలయాలు, ఆసుపత్రులు, సంస్థలు, స్కీములు, విపరీతంగా పెరిగాయని పనిభారానికి అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య పెరగలేదన్నారు. ఉద్యోగుల సంఖ్యను పెంచకుండా నలుగురి పనిని ఒకరి దగ్గర చేయిస్తున్నారని ఈ కారణంగా 4వ తరగతి ఉద్యోగులు అల్లాడిపోతున్నారని తెలిపారు. అధికారులు, సిబ్బంది పని భారంతో ఇబ్బంది పడుతున్నా వాటి గురించి చర్చించటం, ఆ అవసరాలు తీర్చటం మాని అనవసర విషయాలపై రాద్ధాంతాలు చేస్తూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టటం ఓ ఆనవాయితీగా టీటీడీ యాజమాన్యం మార్చుకోవడం దురదృష్టకరమన్నారు. స్విమ్స్ ఆసుపత్రిలో 35 మంది ఉద్యోగులకు హిందూయేతరులు అంటూ నోటీసులు జారీచేసి వేధింపులకు గురిచేస్తూ సర్టిఫికెట్లు చూపించమని, పాఠశాలలకు వెళ్లి తనిఖీలు చేస్తూ టీటీడీ విజిలెన్స్ విభాగం వారు మానసిక ఇబ్బందికి గురి చేస్తున్నారని విమర్శించారు. టీటీడీలోని అన్ని విభాగాల ఉద్యోగుల్లో యాజమాన్యం పట్ల అసంతృప్తి ఏర్పడిందన్నారు. సమస్యలు పరిష్కరించటం చేతగాక, ఉన్న ఉద్యోగులలో కొందరిని వివరణ కూడా కోరకుండా స్వల్ప కారణాలతో సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు పేరిట ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇటీవల 18 మందికి పైగా ఉద్యోగులను సస్పెండ్ చేయడం, పలువురికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వత్తిడి కారణంగా అనేకమంది ఉద్యోగులు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. చిన్న వయసులోనే గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. టీటీడీ యాజమాన్యం ఈ వైఖరిని మార్చుకోకుంటే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

మహిళా డిగ్రీ కళాశాలలో కార్యశాల

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం, ఐఐసి, ఐక్యుఏసి, అనుదీప్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో "గూగుల్ ఏఐ ఎసన్షియల్స్" అనే అంశంపై 2 రోజుల కార్యశాల బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ చాలా శక్తివంతమైందన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విద్య, ఆరోగ్య, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, బ్యాంకు, రోబోలు, ఆర్థిక రంగాలలో ఉపయోగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమ రిసోర్స్ పర్సన్ అనుదీప్, ఫౌండేషన్ సీనియర్ టెక్నికల్ ట్రైనర్ సి.సుబ్రహ్మణ్యరెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ పోర్టేషన్, ఫైనాన్స్, హెల్త్, ఎంటర్టైన్మెంట్, ఆటో రిపీటివ్ టాస్కులు మొదలైన వాటికి ఏఐ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, ఐఐసి కో ఆర్డినేటర్ డా ఉమారాణి మాట్లాడుతూ భవిష్యత్తును సంరక్షించుకోవడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రమణి, విద్యుల్లత, ఉమాదేవి, భారతి, జ్ఞాన ప్రసూన, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు శ్రీలక్ష్మి, బాలకృష్ణ ప్రియ, భారతి, సంఘమిత్ర, గిరీష్ కుమార్ వారి బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికే శ్రీజ డెయిరీ

ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు మహిళా సమైక్య కార్యాలయంలో జై కా ప్రాజెక్టు సహకారంతో శ్రీజ వీసీజీ, ఎంఆర్జి మహిళా సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పేడు శ్రీజ పాల శీతలీకరణ ఏరియా మేనేజర్ విశ్వనాథం మాట్లాడుతూ శ్రీజ సంస్థ, నేషనల్ డైరీ డెవలప్మెంట్ (డిఆర్డిఓ) సహకారంతో మహిళా పాల ఉత్పత్తిదారుల కోసం ఏర్పడిందని, ఇందులో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నుండి చైర్మన్ వరకు అందరూ మహిళలే కావడం విశేషమన్నారు. పాల సేకరణలో శ్రీజ భారతదేశంలో రెండువ స్థానంలో ఉండగా, ఏపీలో మూడో స్థానంలో ఉందని తెలిపారు. రైతులు పాల నాణ్యతను పెంచేందుకు శ్రీజ క్యాటిల్ ఫీడ్, మినరల్ మిక్సర్ వాడాలని సూచించారు. మహిళ ఆర్థిక అభివృద్ధికి శ్రీజ ఎల్లప్పుడూ తోడ్పడుతుందని, డ్వాక్రా సంఘాల ద్వారా ఆవుల కొనుగోలుకు రుణ సహాయం అందిస్తుందన్నారు. ఏరియా పిఐబి అధికారి నాగభూషణ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీజ సంస్థ 2014లో 27 మందితో ప్రారంభమై ప్రస్తుతం లక్ష 20 వేలు పైగా మహిళా సభ్యులతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో నాలుగు వేల గ్రామాలకు విస్తరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఐబి చెంచు మోహన్, శ్రీజ డైరీ ఏపీఎం సరిత, ఏరియా సూపర్వైజర్ సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఉపాధ్యాయ మహాసభల జయప్రదానికి పతాక జాతా

ప్రజాశక్తి - రేణిగుంట: 8, 9,10 తేదీలలో కలకత్తాలో జరిగనున్న ఆలిండియా ఉపాధ్యాయ సంఘం, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) రజతోత్సవ మహాసభలను పురస్కరించుకొని రేణిగుంట రైల్వేస్టేషన్ వద్ద ఎస్టిఎఫ్ఐ జెండాను స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, రాష్ట్ర కార్యదర్శులు యస్.యస్.నాయుడు, జి.వి.రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టిఎఫ్ఐ మహాసభల్లో గతంలో జరిగిన కార్యక్రమాలు సమీక్షించుకొని ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, నూతన పెన్షన్ విధానం రద్దు కోసం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేస్తామని తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణలో నాయకులు పాలెం మహేష్ బాబు, మాదన విజయ కుమార్, ముత్యాల రెడ్డి, షేక్ జాబీర్, మణి గండన్, లింగమయ్య, నిర్మల, దీనావతి, ఆదినారాయణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యంబియు నూతన విద్యార్థులకు స్వాగతం

ప్రజాశక్తి - రామచంద్రాపురం(చంద్రగిరి): ఏ రంగంపేట, ఎంబియులో 2025-26 విద్యా సంవత్సరానికి నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నామని ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు పేర్కొన్నారు. కొత్త విద్యార్థులను స్వాగతించడానికి మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో ఫ్రెష్‌మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 2025ను బుధవారం నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్-ఛాన్సలర్ డాక్టర్ నాగరాజ్ రామారావు, రిజిస్ట్రార్ డాక్టర్ సారథి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

దేవస్థానం భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణ పరిధి, పోలయ్య గుంట వద్ద కోదండ రామాంజనేయ స్వామి దేవస్థానానికి చెందిన భూమిని కొంతమంది ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి, గూడూరు ఎండోమెంట్ ఆఫీసర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఏసీ మాట్లాడుతూ దేవాలయ భూమికి చెందిన ఆక్రమణలను తొలగిస్తున్నామని ఆక్రమణదారులు దేవాలయ భూమిని ఖాళీ చేయాలన్నారు. ఆక్రమణల తొలగింపులో దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పనిచేయని ఫోన్లు మాకొద్దు

ప్రజాశక్తి - తొట్టంబేడు: మండల కేంద్రంలోని స్థానిక మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు పనిచేయని ఫోన్లు మాకొద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య మాట్లాడుతూ ప్రతినిత్యం గర్భిణీలు, బాలింతలు, పసిపిల్లలకు పౌష్టికాహారం అందించే అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వం పనికిరాని ఫోన్లు ఇచ్చి రోజుకు ఒక కొత్త యాప్‌లలో లబ్ధిదారుల వివరాలను పొందుపరచాలని చెప్పటం అంగన్వాడీ కార్యకర్తలకు పనిభారం పెంచడమేనని మండిపడ్డారు. అనంతరం ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లను సిడిపిఓ కార్యాలయం అధికారులకు తిరిగి అప్పగించారు. ఈ కార్యక్రమంలో రేవతి, పుష్ప, సక్కుబాయి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెగా రిసా అవగాహన సెమినార్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్-2, టైర్-3 నగరాల్లో పెట్టుబడిదారుల విద్యపై అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాంతీయ పెట్టుబడిదారుల సెమినార్ల'ను ఆవిష్కరించిన్నట్లు సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సెమినార్లు, పెట్టుబడిదారులకు సురక్షితమైన, బాధ్యతాయుత పెట్టుబడుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, సెక్యూరిటీల మార్కెట్లో కొత్తగా ప్రవేశించే వారికి సరికొత్త దిశను చూపిస్తాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న పెట్టుబడిదారులకూ సమగ్ర సమాచారాన్ని అందించి, అవగాహనతో కూడిన పెట్టుబడుల వైపు ప్రోత్సహించడమే ఈ ప్రయత్నం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సెబీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడంలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో 'మెగా రిసా ' (ప్రాంతీయ పెట్టుబడిదారుల అవగాహన సెమినార్) కూడా ఒకటి. సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్-ఇన్వెస్టర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ (స్మార్ట్ ఐఏఎప్స్), చెక్, వ్యాలిడేటెడ్ యుపిఐ హ్యాండిల్స్, 'సార్తి' మొబైల్ యాప్, సెంట్రలైజ్డ్ ఫీ కలెక్షన్ మెకానిజం, స్టాండర్డైజ్డ్ కాంట్రాక్ట్ నోట్స్, వినియోగదారుల గిరాకీ పరిష్కార మెకానిజమ్స్, నేషనల్ ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్ వంటి ప్రారంభాలన్నీ పెట్టుబడిదారుల హక్కులను బలపరిచే దిశగా రూపొందించబడ్డాయన్నారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (లీడ్ ఎంఐఐ) భాగస్వామ్యంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) 'స్మార్ట్ పెట్టుబడి-సురక్షితమైన భవిష్యత్తు వైపు' అనే ఇతివృత్తంతో మెగా రిసా (రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్నెస్) ను విజయవంతంగా నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమానికి 800 మందికి పైగా సంభావ్య పెట్టుబడిదారులు హాజరయ్యారు, ఇందులో 70% మంది మహిళలు పాల్గొన్నారని తెలిపారు.

వైసీపీ నాయకుల విరాళం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలం పెద్ద చల్లారగుంట పంచాయతీ కేంద్రంలోని కామి దొడ్డి గంగమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రాణ ప్రతిష్టను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంభాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి మొగశాల కృష్ణమూర్తి, రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు, బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, యువజన నాయకుడు మొగసాల శైలేష్ రెడ్డి, పెద్దపంజాణి మండలం వైస్ ఎంపీపీ జిడి బాబు, స్థానిక సర్పంచ్‌లు నారాయణరెడ్డి, నాగభూషణం రెడ్డి, ఎంపిటిసి రెడ్డప్ప, వైస్ సర్పంచ్ మంజునాథరెడ్డి, అప్పి స్వామి, అమరనాథ రెడ్డి, రఫీ గ్రానైట్ మంజు, మండల వైసిపి యూత్ ప్రెసిడెంట్ మహేష్, వైసిపి నాయకులు లక్షల రూపాయల్లో విరాళం అందించారు.

విద్యార్థులకు కిట్లు వితరణ

ప్రజాశక్తి- పలమనేరు: గడ్డూరు మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కిట్లు దాత శ్రీ పురం సీతారామయ్య సాయంతో బుధవారం వితరణ చేశారు. విద్యార్థులలో ఆనందం నెలకొని, విద్యపై మరింత ఆసక్తి పెరిగిందని, ఇలాంటి ఆదరణ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని దాత అందించిన ఈ గొప్ప సాయానికి పాఠశాల విద్యార్థుల తరపున ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రాపౌట్స్ విద్యార్థులను స్కూల్లో చేర్పించాలి

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండల పరిధిలోని తీర్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు నిలిపివేసిన విద్యార్థులను తిరిగి స్కూలులో చేర్పించారు. ఇదే పాఠశాలలో గతంలో కే. వెంకటేష్ కుమార్తె, కే అపూర్వ 8 తరగతి చదువుతూ ఇంటి సమస్యల వల్ల తల్లిదండ్రులకు తోడ్పడేందుకు విద్యాభ్యాసం నిలిపివేసి ఇంటి వద్దనే ఉండిపోయారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీర్థం ఉపాధ్యాయ బృందం కె అపూర్వ తల్లిదండ్రుల వద్దకు చేరుకొని ప్రభుత్వం వారు అందిస్తున్న తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ యూనిఫారం, షూలు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తున్న విషయాన్ని తెలిపారు. చదువులోనే సంపద ఉందనే కోణంలో తల్లిదండ్రులకు వివరించి ఆ విద్యార్థినులను మళ్లీ పాఠశాలలో ఉపాధ్యాయులు చేర్పించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి లక్ష్మీపతి, ఉపాధ్యాయులు వి మధుసూదన్ రావు, ఏ ఉదయ బాబు, కె. రాజశేఖర్, ఎం. కౌసల్య, సి అర్ పి షేక్ షాబుద్దీన్ పాల్గొన్నారు.

మోహన్ నాయుడికి ఘన సత్కారం

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ఎం మోహన్ నాయుడుని నియమించిన సందర్భం గా మోహన్ నాయుడుని టిడిపి జిల్లా యాదవ సాధికార అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి , పూల బొకేను అందించి , స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు వేల్కూరు జాన్, టిడిపి నాయకులు దినకర్, రాజ్ కుమార్, పుష్ప రాజ్ పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘ డైరెక్టర్‌గా పూజారి నాగరాజు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలంలోని తయ్యూరు గ్రామ పంచాయతీ పెద్దతయ్యూరు గ్రామానికి చెందిన పూజారి నాగరాజు ఎస్ఆర్ పురం మండలం వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అభివృద్ధి కోసం క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు డైరెక్టర్ పదవి వచ్చేందుకు కృషిచేసిన రాష్ట్ర చీఫ్ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్, జిల్లా నాయకులు మండల నాయ కుల కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు శక్తివంచన లేకుండా సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. మ్మెల్యే డాక్టర్ థామస్ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని నాగరాజు తెలిపారు.

జీడిగుట్లలో తాగునీటి సమస్య

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని చెల్లిగానిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన జీడిగుట్ల గ్రామంలో రెండు నెలల నుండి తాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని పలు దళిత కుటుంబాల వారు బుధవారం మండల కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాలు క్రితం నీటి నిల్వ ఓవర్ ట్యాంకును వికోట మండలానికి సంబంధించిన స్థలంలో నిర్మించారని కానీ రామకుప్పం మండలం బైప రెడ్లపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలంలో వికోట మండలానికి సంబంధించిన కొంగాటం పంచాయతీ వారు బోరు వేశారన్నారు. కానీ అప్పుడు ఉన్న అధికారులు, నాయకులు ఆ నీటిని ఇరు గ్రూపులూ ఉపయోగించుకోవచ్చునని అప్పుడే చెప్పారన్నారు. కానీ ఓవర్ ట్యాంకు ఉన్న స్థలంలో మామిడి కాయల మండీల నిర్మాణం కోసం అక్కడున్న నీటి నిల్వ ట్యాంకును తొలగించారని అప్పటి నుండి తాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ విషయాన్ని చలిగానిపల్లి పంచాయతీ సెక్రెటరీకి విషయం చెప్పడంతో అక్కడి నుండి పైపులైను కలెక్షన్ తీసుకోవాలని సూచించడంతో వారు అక్కడి నుండి కలెక్షన్ ఇవ్వడానికి వెళితే వి కోట మండలానికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు మీకు నీళ్లు వదిలేది లేదని తమపై దౌర్జన్యం చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై సివిల్ రైట్స్ డే జరిపిన రోజు తహశీల్దారు కు, ఎంపీడీవోకు అర్జీ సమర్పించినా స్పందన లేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించా

స్పందించాలని అధికారులకు వినతి

లని వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎంఆఆర్‌పిఎస్ కుప్పం నియోజకవర్గ కో ఇన్‌చార్జి వెంకటేష్ మాదిగ, రామకుప్పం ఇన్‌చార్జ్ గోవిందప్ప మాదిగ, మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర మాదిగ, వెంకటేష్ మాదిగ, రమేష్ మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండలం పల్లి చెరువు గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తవణంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక వైద్య సిబ్బందితో కలిసి తల్లి పాలు, ముర్రుపాలు ప్రాముఖ్యతపై వివరించారు. పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు తాగించాలని, తల్లి, ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటిదని వివరించారు. ముందస్తు ఆరోగ్య చర్యలు, వ్యక్తిగత శుభ్రత, పరిశుభ్రత, పరిసరాలు , పరిశుభ్రత మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ ఎం జీవకళ, సిహెచ్ఓ కె సుధీర్, ఏఎన్ఎం ఈ హేమ , అంగన్‌వాడీ టీచర్ ఎ రెడ్డెమ్మ, ఆశ కార్యకర్తలు భువనేశ్వరి, సుజాత, శ్రీదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డాక్టర్ మౌనిక అన్నారు. తూగుండ్రం పిహెచ్‌సిలో తల్లిపాలు వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. గ్రామంలో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మరుక్షణమే బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలని సూచించారు. శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరువైజరు శ్రీలక్ష్మి, నర్సులు, హాస్పిటల్స్, సిబ్బంది, ఆశా, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీడని తండ్రీ కొడుకుల బంధం!

- రైలు ప్రమాదంలో కుమారుడు మృతి
- అంత్యక్రియలు మరుసటి రోజే తండ్రి కన్నుమూత
- సోమలలో విషాదఛాయలు

ప్రజాశక్తి -సోమల: తండ్రీ కొడుకుల బంధం చివరకు మరణంలోనూ వీడలేదు. కొడుకు మృతి చెందిన మరుసటి రోజే తండ్రి మరణించడంతో ఆ ఇంట, ఆ ఊరిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మండల కేంద్రమైన సోమల సంత గేటు వీధిలో కాపురం ఉంటున్న వెంకటరెడ్డి, భార్య సుబ్బమ్మ మేస్త్రీ పనిచేసుకుంటూ జీవనం జీవనం సాగిస్తూ ఉండేవారు. వీరికి విశ్వనాథం(43) అనే కుమారుడు వున్నాడు. విశ్వనాథం టైలర్ వృత్తి చేసుకుంటూ బెంగళూరులో భార్య శిల్ప , కుమారులు కౌశిక్ రెడ్డి, దేవాన్ష్ రెడ్డి లతో ఉండేవాడు. ఆదివారం రైలు ప్రమాదంలో విశ్వనాథం మృతి చెందినట్లు సమాచారం రావడంతో సోమల నుండి తల్లిదండ్రులు బెంగళూరుకు వెళ్లి మృతదేహాన్ని తీసుకువచ్చి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం రాత్రి వెంకటరెడ్డి కుమారుడి మృతితో దిగులు చెందుతూ మనోవేదనకు గురై నిద్రలోనే కన్నుమూశాడు. దీంతో బుధవారం వెంకటరెడ్డికి బంధువులు కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. రెండు రోజుల వ్యవధిలో తండ్రి కొడుకు మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

టమాటా ధరలు పైపైకి..

- తగ్గుతున్న దిగుబడి
- వర్షాలతో మచ్చలు, బూజు తెగలు

ప్రజాశక్తి- పుంగనూరు

ఓ వైపు టమాటా ధరలు రోజురోజుకు పెరుగుతుంటే మరో వైపు సాగు విస్తీర్ణం దిగుబడి మాత్రం తగ్గుతూ వస్తోంది.. రెండు నెలల క్రితం టమాటా పంటకు ధర లేకపోవడంతో రైతులు తీవమైన నష్టాలను చవిచూశారు. కనీసం గిట్టుబాటు ధర కూడా లేకపోవడంతో చాలా మంది రైతులు పంటను కోయకుండానే పొలాల్లో వదిలేశారు.. మరి కొందరు పశువులకు వేతగా వేశారు. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోగా నష్ట ఊబిలో కూరుకుపోయారు. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. టమాటా పంటతో రైతాంగం కోలుకోలేని దెబ్బ కొట్టింది.

ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో కిలో రూ.3 నుంచి 4లు వరకు ధరలు ఉండగా ప్రస్తుతం పుంగనూరు వ్యవసాయ మార్కెట్లో మొదటి రకం టమాటా కిలో రూ.35 నుంచి 40లు, రెండో రకం కిలో రూ.32 నుంచి 70లు, మూడవ రకం కిలో రూ.29 నుంచి 40లు ధరలు పలుకుతున్నాయి. నాణ్యతను బట్టి టమాటాల ధరలు నిర్ణయిస్తారు. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. పుంగనూరు వ్యవసాయ మార్కెట్ నుండి తమిళనాడు రాష్ట్రంలోని మధురై, తిరుచ్చి, పేని, చెన్నై, ఈ రోడ్డు, తిరునామలై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైజాగ్, అనకాపల్లి, శ్రీకాకుళం, కాకినాడతో పాటు ఒరిస్సా, కలకత్తా ప్రాంతాలకు టమాటాల ఎగుమతులు నిత్యం జరుగుతూ ఉంటాయి. ప్రస్తుతం బుధవారం పుంగనూరు మార్కెట్‌కు 311.73 మెట్రిక్ టన్నులు టమాటా వచ్చినట్లు అధికారులు తెలిపారు.

పుంగనూరు నియోజకవర్గంలో అత్యధికంగా సీజన్ ప్రారంభంలో టమాట పంట సాగు చేశారు. గిట్టుబాటు ధర లేక పశువుల మేతగా, మరి కొన్నిచోట్ల పొలంలోని పంటను వదిలివేయడం జరిగింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పంటకు నల్ల మచ్చలు, బూజు

తెగలు వ్యాధులు సోకే ప్రభావం ఉన్నట్టు ఉద్యానవన శాఖ అధికారులు తెలుపుతున్నారు. కురుస్తున్న వర్షాలతో రసం పీల్చే పురుగులు, ఫంగల్ వ్యాధి ఆకులపై ప్రభావం చూపుతుంది. ఈ వ్యాధుల బారిన పడకుండా ఉద్యానవన శాఖ అధికారులు సూచించే సూచనలు పాటించాల్సి ఉంది. ఉద్యానవన శాఖ పరిధిలో పుంగనూరు మండలంలో 1200 ఎకరాల్లో, పెద్దపంజాణి 450, గంగవరం370 ఎకరాలలో టమాటా పంట సాగులో ఉన్నట్టు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారులు సూచించే సూచనలు పాటిస్తూ పంటను కాపాడుకుంటే మరింత దిగుబడితోపాటు లాభం రైతులకు వచ్చే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.

రీ ఓపెన్‌కి తావు లేకుండా అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, మండల తదితర అధికారులతో వర్చువల్‌గా ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ మోహన్ కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పాడెల్, డీఎఫ్ఓ ధరణి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు.

వాడుకలోకి ఆర్వో ప్లాంట్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న ఆర్వో ప్లాంట్ లోపలి పరికరాలు మరమ్మతుకు గురి కావడంతో గత నెల 30వ తేదీ ప్రజాశక్తి దినపత్రికలో 20 రోజులుగా ప్రజలకు అందని తాగునీరు అన్న శీర్షిక వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి విశ్వమాలిని బుధవారం మెకానిక్‌ను పిలిపించి లోపలి పరికరాలను బాగు చేయించి ఆర్వో ప్లాంట్ నుండి శుద్ధ జలం వచ్చే విధంగా బాగు చేయించారు. అదేవిధంగా శివాలయం వద్ద ఉన్న ఆర్వో ప్లాంట్ కూడా ఇటీవల కాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా మూతపడి ఉండడంతో జూలై 30వ తేదీ ప్రచురించిన వార్తకు స్పందించి విద్యుత్ కనెక్షన్ ఇచ్చి శుద్ధ జలాన్ని అందిస్తున్నారు. ప్రజాసమస్యలపై ప్రజాశక్తిలో వార్త రావడం అధికారులు స్పందించడం సమస్యలను పరిష్కరించడంతో పలువురు ప్రజాశక్తిని అభినందించారు.

వరసిద్ధుని సేవలో నటి రమ్యకృష్ణ

ప్రజాశక్తి- ఐరాల: స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని సినీ నటి రమ్యకృష్ణ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.



నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం..

- పాలకుల నిర్లక్ష్యానికి.. శిథిలాలే సాక్ష్యం - కనుజువంక పూడికతీతకు మోక్షం ఎప్పుడో..

ప్రజాశక్తి- వి కోట: వందలాది ఎకరాలకు నీరు అందించి పచ్చని పొలాలకు వేలాది కుటుంబాల రైతుల ఆనందానికి నిలయమై నేడు నాయకుల నిర్లక్ష్యానికి శిథిలావస్థకు చేరుకున్న దీన దుస్థితి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది గొలుసుకట్టు చెరువులకు నిలయమైన కనుజువంక. అత్యంత వెనుకబడిన ప్రాంతమైన వీకోట, రామకుప్పం ప్రాంతాల్లో సాగునీటి కష్టాలను తీర్చేందుకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నీరు- మీరు కార్యక్రమం కింద లక్షలాది రూపాయలు వెచ్చించి గొలుసుకట్టు చెరువుల అనుసంధాన కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. వర్షాకాలంలో చెరువుల నుండి మొరవల ద్వారా వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకుని ఇతర చెరువులను నింపే లక్ష్యంతో రామకుప్పం ప్రాంతం నుండి చెరువుల అనుసంధానం చేస్తూ వీకోట మండలంలోని ఎస్.బండపల్లి, చింతమకంపల్లి తదితర పంచాయతీలకు చెందిన చెరువులకు నీటిని మళ్లించారు. దీనితో ఎగువ ప్రాంతాల్లో పడిన వర్షపు నీరు అన్ని చెరువులను నింపుతూ చివరకు వృధా నీరు తమిళనాడుకి వెళ్లే విధంగా అప్పటి పాలకులు ముందుచూపుతో ఈ ప్రాజెక్టును చేపట్టి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారడంతో పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా గొలుసుకట్టు చెరువుల అనుసంధాన ప్రక్రియలో చేపట్టిన కనుజువంక కాలువలు పూడిపోవడంతో పాటు కాలువలలో మట్టి, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. తూముల వద్ద ముళ్లపదులు పేరుకుపోవడంతో అవి మూసుకుపోయాయి. దీనితో చెరువులకు రావాల్సిన నీళ్లు ఆగిపోవడంతో చెరువులు బీడులుగా మారాయి. దీనితో భూగర్భ జలాలు అడుగంటు కోవడంతో లక్షల రూపాయలు వెచ్చించి రైతులు బోర్లు వేస్తున్నా నీళ్లు రావడం లేదు. దీనితో వారు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మరలా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోని కనుజువంక గొలుసు కట్టు చెరువుల కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పాలకులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన
పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ...
ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
మండల అభివృద్ధి అధికారి మరియు సిబ్బంది
పెద్ద పంజాణీ మండలం, చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆకాశంలో తొలి తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రమణ హరి దాము
ప్రజాశక్తి అభిమాని
గంగవరం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
బి.ప్రభాకర్,
టిడిపి నాయకులు
చౌడేపల్లి మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల
ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే
పాశుపతాస్త్రాన్ని సందిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో
ప్రజల పక్షంగా ఉంటూ నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ప్రజాశక్తియాజమాన్యానికి, సిబ్బందికి
హృదయపూర్వక శుభాకాంక్షలు.
సురేష్
పశుగణాధికారి, పత్తికొండ
డా॥కె.కల్పన
పశువైద్యాధికారి గంగవరం
రాజ్యలక్ష్మి
పశుగణాధికారి, గుండిగల్లు
డా॥కె.రెడ్డి ప్రియాంక
పశువైద్యాధికారి, కీలపట్ల
ముద్దుక్రిష్ణ
జూనియర్ పశుగణాధికారి, గండ్రాజుపల్లి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఆకాశంలో తొలి
తెలుగు అక్షరాన్ని సంధించి,
అవినీతిపరుల గుండెల్లో నిద్రించి,
సమాజ చైతన్యమే ధ్యేయంగా
ముందుకు సాగుతున్న
తెలుగు దినపత్రిక
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
బి. లక్ష్మినారాయణ, ఎ.ఇ
పెద్దపంజాణి మండలం
బి.జయలక్ష్మి, ఎ.ఇ
పలమనేరు రూరల్
బి.దేవీప్రియ, ఎ.ఇ
గంగవరం మండలము
యం. చోక్లా నాయక్, డి.ఇ.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక,
విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం
ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా
హృదయపూర్వక శుభాకాంక్షలు
పి.రెడ్డెమ్మ ఎ.పి.ఓ
ఉపాధిహామీ సిబ్బంది,
పెద్ద పంజాణి మండలం

వి కోట సింగిల్ విండో కార్యవర్గ సభ్యులతో పమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే

రైతులకు కూటమి ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -వికోట : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి తెలిపారు. వికోట మండల పరిధిలోని సింగిల్ విండో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి వికోట ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఛైర్మన్‌గా నారాయణస్వామి వద్ద ప్రమాణ స్వీకారం చేయించారు. డైరెక్టర్లుగా జయప్ప, మూర్తిలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముదరం దొడ్డి సింగిల్ విండో ఛైర్మన్‌గా హరినాథ్ రెడ్డి, డైరెక్టర్లుగా రాధాకృష్ణ, చిన్నబ్బ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యవర్గ సభ్యులచే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో సెంట్రల్ బ్యాంకుకు చాలా ఘనమైన చరిత్ర ఉందని, రైతులకు సకాలంలో తక్కువ వడ్డీకి రుణాలందించి సింగిల్ విండో కార్యవర్గం వారికి అండగా నిలిచి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతుల సహకారంతో నడిచే బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకుల స్వయం సంవృద్ధికి రైతులు తోడ్పాటు అందించి సక్రమంగా తిరిగి రుణాలు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు రంగనాథ్, రాంబాబు, చౌడప్ప, ఓబుల్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్, ధీరజ్, విశ్వనాథ్, మురుగేష్, , శభరీష్, సతీష్, అమర్ పాల్గొన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి

ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలం లోని చవటగుంట పీఏసీఎస్ అధ్యక్షుడిగా ఆళ్లమడుగుకు చెందిన తెలుగు యువత జీడీనెల్లూరు నియోజక వర్గ ఉపాధ్యక్షులు బోడిరెడ్డి సుధాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకంపై పలువురు తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. అధికారికంగా బుధవారం నియామక పత్రాలు వెలువడిన సందర్భంగా ఎమ్మెల్యే థామస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చవట గుంట సింగిల్ విండో డైరెక్టర్‌గా వేణుగోపాలపురం 'బియం రవి' నియామకం, డైరెక్టర్‌గా నియమితులైన గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎస్‌సి సెల్ వైస్ ప్రెసిడెంట్, టిడిపి సీనియర్ యువ నాయకుడు, తిరుమలయ్య పల్లి పంచాయతీ వేణుగోపాలపురం గ్రామానికి చెందిన 'బియంరవి'కి టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు.

పిఎసిఎస్ త్రీ మెన్ కమిటీ అధ్యక్షులుగా మోహన్ నాయుడు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం పీఏసీఎస్ త్రీ మెన్ కమిటీ అధ్యక్షులుగా ఎల్లాపల్లికి చెందిన మోహన్ నాయుడును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీఏసీఎస్ త్రీ మెన్ కమిటీ మెంబర్లుగా వరత్తూరు పంచాయతీ కి చెందిన జ్యోతి యాదవ్ , ముక్కళత్తూరు పంచాయతీ కి చెందిన ఇమానుయేలు లను నియమించింది. ఈ సందర్భంగా మోహన్ నాయుడు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబా బు, ప్రభుత్వ విప్ థామస్ లతో పాటు తన నియా మ కానికి సహక రించి న టిడిపి నేతలు, కార్య కర్తలకు కృతజ్ఞ త లు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యత లను చిత్తశుద్ధితో రైతుల అభివృద్ధి తో పాటు టీడీపీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

మోహన్ నాయుడు

జ్యోతి యాదవ్

ఇమానుయేలు

సరిలేరు మీకెవ్వరు..నేటి యువతకు ఆదర్శప్రాయులు

ప్రజాశక్తి- వి కోట: ప్రజలకు సమాజానికి ఎటువంటి సందర్భంలోనైనా మంచి చేయాలని తపించి విజ్ఞానరంగం, రాజకీయ రంగంలో రాణించి నేటి యువతరానికి మండలంలోని కొంత మంది మేధావులు ఆదర్శప్రాయంగా నిలిచారు.

బాబన్న నుండి. రామన్న వరకు..

సర్పంచ్ స్థాయి నుండి రామచంద్ర నాయుడు..

గతంలో నియోజకవర్గాల పునర్ విభజనకు ముందు వి కోట మండలం లోని కొన్ని గ్రామ పంచాయతీలు కుప్పం నియోజక వర్గంలో భాగమై కొనసాగేవి. మండల ప్రజలు ప్రస్తుత ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రిగా ఆదరించారు. తమ అభిమానాన్ని చాటి చెప్పి తనను ఆదరించిన మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచిన బాబన్న స్ఫూర్తితో నాటితరం నేతల ముందు వరుసలో నిలిచినవారు (రామన్న) రామచంద్ర నాయుడు. సర్పంచ్ స్థాయి నుండి ఎంపీపీ, జడ్పిటిసి తదితర పదవులను అధిరోహించి అంచలంచెలుగా ఎదిగి పలమనేరు ఏఎంసి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి పదవులకే వన్నెతెచ్చారు రామన్న. అధినాయకత్వంతో ఉన్న సాన్నిహిత్యంతో దశాబ్దాల కాలంగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడంలో వారు తనదైన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి పరిచే లక్ష్యంతో మండలంలో 24 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు వారు విశేష కృషి చేశారు. రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో గొలుసుకట్టుతో చెరువుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రైతుల అభివృద్ధికి, వ్యాపారుల సౌలభ్యం కోసం నూతన దుకాణ సముదాయాలు నిర్మించి ఆదర్శంగా నిలిచారు. జనం మెచ్చే నాయకుడు అవ్వాలంటే ఉన్నత లక్షణాలు కలిగి ఉండాలన్న సిద్ధాంతాన్ని కట్టుబడి రాజకీయాల్లో కొనసాగుతూ నేటితరం యువత ఎంత కష్టమైన సమస్యనైనా పరిష్కరించేందుకు రామన్న ఉన్నాడన్న ధైర్యంతో వారిని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయ రంగంలో ముందుకు దూసుకెళ్తున్నారు.

నిత్య కృషీవలుడు డాక్టర్ సిహెచ్ మోహన్ రావు

చదువుతోపాటు సంస్కారం అలవర్చుకొని విభిన్న రంగాల్లో రాణిస్తూ దశాబ్దాల కాలంగా ఎందరికో మార్గదర్శ కులుగా నిలిచారు డాక్టర్ సిహెచ్. మోహన్ రావు. పశు వైద్యంలో డాక్టరెట్ సాధించిన ఆయన కమ్యూనిజం భావజాలాలు ఉన్న కుటుంబం నుండి వచ్చి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చొరవతో హెరిటేజ్‌లో ఉద్యోగిగా తన జీవితాన్ని ప్రారంభించారు. కష్టపడి అంచలంచెలుగా ఎదుగుతూ వినూత్న రీతిలో ఆధునిక పద్ధతులను అనుసరించి డ్రాగన్ ఫ్రూట్ సాగులో లాభాలు ఆర్జిస్తున్నారు. నేడు వివిధ రంగాల్లో దూసుకుపోతున్న యువతకు వారు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారు. రాజకీయాల్లో తన మేధాశక్తితో వీకోట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాన్ని టిడిపి మూడుసార్లు పైగా కైవసం చేసుకోవడంతో పాటు పలు ఎన్నికల్లో పార్టీ విజయానికి వీరి వ్యూహాలు అమోఘమని ప్రత్యర్థులు చేత కూడా ప్రశంసలందుకున్న ఘనుడు. రాష్ట్రస్థాయిలో రాజకీయ పలుకుబడి కలిగిన వీరు మండల అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో మొట్టమొదట చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని వీ కోటలో ఏర్పాటు చేసి గ్రామపంచాయతీకి జాతీయ స్థాయి పురస్కారాన్ని అందించడంలో ఈయన తోడ్పాటు అందించారు. ఇలాంటి అనుభవం గడించిన విద్యావేత్తల సలహాలు సూచనలు నేటి తరానికి ఎంతో ఉపయోగకరమని యువత భావిస్తోంది.

పొదుపు స్ఫూర్తి ప్రధాత డాక్టర్ జి.దశరథరెడ్డి..

మహిళల ఆర్థిక అభివృద్ధి, ప్రజా చైతన్యమే లక్ష్యంతో వెనుకబడిన ప్రాంతమైన వీకోట ప్రాంత మహిళల్లో ఆర్థిక చైతన్యాన్ని నింపిన మహోన్నత వ్యక్తి ఆదర్శప్రాయుడు అమాక్స్ అధినేత డాక్టర్ జి.దశరథ్ రెడ్డి. మహిళల్లో ఆర్థిక విప్లవానికి పొదుపు అనే ఆయుధాన్ని ఇచ్చి వారి కుటుంబాలు ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు వారు దోహదపడ్డారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్లు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు స్వచ్ఛమైన తాగునీరు, పేద ప్రజలకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. ధార్మిక కార్యకలాపాలతో పాటు సహాయం కోసం వచ్చేవారికి తాను ఉన్నానంటూ సహకార అందించే దాన గుణం ఉన్న వ్యక్తి వారని రాష్ట్రపాలకులచే ప్రశంసలు అందుకున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులుగా సమాజ సేవలో తన వంతు కృషి చేస్తున్నారు.

పేదరికం అడ్డురాని చదువుల 'చక్రవర్తి'

పేదరికం నుండి కష్టాలను జయించి ఉన్నత ఆశయాలతో చదువునే ఆయుధంగా భావించి అత్యున్నత శిఖరాలను అధిరోహించి ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఆదర్శప్రాయుడిగా నిలిచారు బోయచిన్నాగన పల్లికి చెందిన ఆర్.చక్రవర్తి. ప్రభుత్వబడులు వసతి గృహాల్లో కష్టపడి చదివి నేడు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రిన్సిపాల్‌గా ఉన్నత స్థానంలో వినూత్నమైన కార్యకలాపాలు నిర్వహిస్తూ జాతీయ స్థాయి పురస్కారాలు అందుకుంటూ తనకంటూ ఒక గుర్తింపు పొందారు. వీరి సహకారంతో జాతీయస్థాయిలో ఎంతో మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు వంటి ఉన్నత స్థానాల్లో సేవలందిస్తున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులుగా కూడా తన సేవలను అందిస్తూ ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

విధేయతకు పెద్దపీట..

మార్గం చూపిన వాడు నాయకుడు గమ్యం చేరుకున్నవాడు సమర్థుడు అన్న నానుడిని నిజం చేస్తూ విధేయతతో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవే లక్ష్యంతో మం డలం నుండి చట్టసభలకు జిల్లా పరిషత్ ఛైర్మన్ స్థానానికి, రెస్కో ఛైర్మన్ వంటి ఉన్నత పదవులు అధిరోహించే స్థాయికి మండల నేతలు ఎదిగారు. మారుమూల ప్రాంతమైన వి.కోట మండలం గొల్లపల్లి నుండి దశాబ్దాల క్రితమే దివంగత ప్రజానేత బిఆర్. దొరస్వామి నాయుడు 1978 వ సంవత్సరంలో కుప్పం ఎమ్మెల్యేగా ఎన్నికై ఈ ప్రాంతానికి ఓ గుర్తింపుని తీసుకొచ్చారు. రాష్ట్రంలోనే చిట్టచివరి ప్రాంతమైన వీకోట కుప్పం ప్రాంతాని కి మెరుగైన విద్యుత్ ను అందించే లక్ష్యంతో రెస్కోను స్థాపించేందుకు వారు విశేషంగా కృషి చేశారు. మారుమూల గ్రామాలకు సైతం విద్యుత్ సరఫరాను అందించిన మహానేతగా నేటికీ ప్రజల చేత కొనియాడ బడుతున్న ప్రజానేత దొరస్వామి నాయుడు స్ఫూర్తితో బిఆర్.సురేష్ బాబు, బిఆర్. రాంబాబు, బిఆర్.సతీష్ వంటి యువ నేతలెందరో రాజకీయాల్లో తమదైన శైలిలో రాణిస్తున్నారు.

కష్టించి పైకొచ్చిన వెంకటే గౌడ..

పేదరికంలో పుట్టి, జీవితంలో మంచి రోజులు చూడా లన్న కసితో కష్టాలను దాటుకుంటూ పట్టుదలతో పోరాడి చిన్న వయసు లో చట్టసభకు ఎన్నికైన యువ నాయకుడు తోటకనుమకు చెందిన మాజీ పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ. పేదరికం రుచిచూసిన తాను పేద ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో తనదైన శైలిలో ప్రజలకు సేవలందించాలన్న ఉద్దేశంతో 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు ఎమ్మెల్యేగా విజయం సాధించి ఎంతోమంది యువతకు మార్గదర్శకుడయ్యారు. చదువు విలువ తెలిసిన వ్యక్తిగా పేద విద్యార్థుల చదువు కోసం నిరంతరం పాటుపడుతున్నారు. ఆయన స్ఫూర్తితో యువత రాజకీయ రంగంలో ప్రజాసేవకై పాటుపడుతున్నారు. రాజకీయాల్లో రాణించేందుకు వారు యువతకు స్ఫూర్తిని నింపారు.

విధేయతకు నిదర్శనం జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు



నమ్మిన సిద్ధాంతా లకు కట్టుబడి విధేయతతో చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ స్థాయికి ఎదిగిన నేత గోవిందప్ప శ్రీనివాసులు (వాసు). పార్టీలు ఏదైనా నమ్మిన ప్రజలకు సేవచేయాలన్న లక్ష్యంతో ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ ఓటమి ఒంటరితనం ఈ రెండు జీవితంలో చాలా నేర్పుతాయన్న సత్యాన్ని గ్రహించి ఓర్పుతో ముందుకెళ్తూ విధేయతతో విజయాలను అందుకున్న నేత, వారని సమకాలిన రాజకీయ నేతలు ప్రశంసిస్తుంటారు. పార్టీ ఏదైనా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ జిల్లా పరిషత్ స్థానానికి వన్నెతెస్తున్నారు శ్రీనివాసులు. జిల్లా పరిషత్ నిధుల నుండి సొంత మండలం వీ కోటకు కోట్లాది రూపాయలు వెచ్చించి తాగునీరు ,సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు విశేషంగా కృషి చేస్తున్నారు. వారి స్ఫూర్తితో నేటి యువత తమ రాజకీయ ఎదుగుదలకు బాటలు వేసుకుంటున్నారు.

పదవులకు వన్నెతెచ్చిన నేత ఆర్‌హెచ్.జయరాం రెడ్డి

ప్రజాసేవలో కొనసాగుతున్న కాలంలో తాము అధిరోహించిన పదవులకు తమ కృషితోనే వన్నె తెచ్చిన నేత ఆర్‌హెచ్. జయరాం రెడ్డి ఒకరు. కొంగాటం పంచా యతీ నుండి సర్పంచ్‌గా దశాబ్దాల కాలంగా అపజయమెరుగక ప్రజా దరణ పొందుతూ తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకున్న కుటుంబం నుంచి ఎదిగిన వారు జయరాం రెడ్డి. వీరి సేవలను గుర్తించిన మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కుప్పం రెస్కోకు జయరామ్ రెడ్డిని ఛైర్మన్‌గా, సెంట్రల్ సిల్క్ బోర్డు డైరెక్టర్‌గా నియమించారు. వారి పాలనలో రెస్కోను విజయపథంలో నడిపించారు. ప్రజలకు, రైతులకు విద్యుత్ సమస్యలను తొలగించి లోఓల్డ్ సమస్యలను పరిష్కరించేందుకు విరివిగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. పేదలకు సహాయం చేయాలన్న లక్ష్యంతో తమ తండ్రి పేరుతో ట్రస్ట్ ఏర్పాటుచేసి పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తు, పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు.

అపోలో జనరల్ మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండల పరిధిలోని నలిశెట్టిపల్లి పంచాయతీ నల్లి శెట్టిపల్లి గ్రామంలో బుధవారం అపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో జనరల్ మెడికల్ క్యాంప్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని గ్రామ ప్రజలకు అన్ని వ్యాధులపై అవగాహన పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన వ్యాధిగ్రస్తులకు అరగొండ అపోలో ఆసుపత్రిలో వైద్య సిహెచ్‌లో అందిస్తామని తెలిపారు. మొత్తం 75 మంది రోగులు పాల్గొన్నారు. ఐదుగురిని అపోలో ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా అరగొండ అపోలో ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామంలోని ప్రజలు చికిత్స నిమిత్తం పది కిలోమీటర్లు వెళ తున్నారని దీన్ని దృష్టిలో వుంచుకుని అపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో జనరల్ మెడికల్ క్యాంప్ ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో అరగొండ అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనిత, డాక్టర్ కృష్ణ, డాక్టర్ అన్స్, పిఆర్ఓ కామ్రుద్దీన్, అపోలో ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత రోగులకు వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు

రహదారిపై విరిగిన చెట్టు కొమ్మలు

రహదారిపై విరిగిన వృక్షం

- వాహన రాకపోకలకు ఇబ్బంది
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- గంగవరం: గంగవరం మండలం కీలపట్ల రోడ్‌లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి సోమవారం వృక్షాల నుండి కొమ్మలు విరిగి రోడ్డుపై పడిపోవడంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. రోడ్డుకు అడ్డుగా వున్న చెట్ల కొమ్మలను తొలగించకుండా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ దారిన వెళ్లే ఆటోలు, స్కూలు బస్సులు చెట్ల కొమ్మలు ఎక్కడ విరిగి వాహనాలపై పడతాయో అనే భయంతో వాహనాలు బికుబిక్కుమని నడపాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ రహదారిలో కీలభట్ల కోనేటి రంగస్వామి దేవాలయానికి వెళ్లే భక్తులు, వాహనాలు సైతం ఎక్కువగా వెళుతుంటాయని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ రహదారిపై విరిగిపడిన చెట్ల కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.

వాట్సాప్ గవర్నెన్స్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -విజయపురం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకుని వారికి అవసరమైన సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకుని పొందవచ్చుని విజయపురం మండలం శ్రీహరిపురం సచివాలయ సిబ్బంది పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై ఆ సచివాలయ సిబ్బంది శ్రీహరిపురం గ్రామంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా సులభంగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దరఖాస్తు చేసుకుని వారికి అవసరమైన సర్టిఫికెట్లు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు, విద్యార్థులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు మైకు సెట్ వితరణ

ప్రజాశక్తి -విజయపురం: విజయపురం మండలం శ్రీహరిపురం

ఆదర్శ పాఠశాలకు బుధవారం విశ్రాంత ఉపాధ్యాయులు హిమాచలం మైక్ సెట్‌ను వితరణగా ప్రధానోపాధ్యాయులు వెంకమరాజుకు అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థి, విశ్రాంత ఉపాధ్యాయులు హిమాచలం సేవలు ప్రశంస నీయమని పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం చాలా అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతి, రగేష్ యాదవ్, విశ్రాంత ఎంపీడీవో సుబ్రహ్మణ్యం రాజు, విశ్రాంత ఎంఈవో జయదేవరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎరుకల య్య, శివరాజు, గ్రామస్తులు సురేష్, గజేంద్ర వర్మ, ఉపాధ్యాయు లు సూరలక్ష్మి, సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి- పూతలపట్టు: విద్యార్థులకు క్రమం తప్ప కుండా నాణ్యమైన భోజన వసతులు కల్పిం చా లని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబరు దేవి గంగమల అధికారులకు సూచిం చారు. పూతల పట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజన వసతులలో రాజీ పడవద్దని సూచించారు. గర్భిణులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. గత రెండు రోజులుగా చిత్తూరు జిల్లాలోని వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూ నాగేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలుగు భాషా సేవే పరమార్థం

- భాషపై మమకారం, అభిమానం పెంపే ధ్యేయం
- ముందుకు సాగుతున్న తులసినాథం నాయుడు, పుష్ప దంపతులు

ప్రజాశక్తి - పలమనేరు రూరల్ (గంగవరం): ఆంగ్ల భాష పట్ల విపరీతమైన మోజు పెంచుకుంటున్న తరుణంలో నేటితరం విద్యార్థులలో తెలుగు భాష పట్ల మనుకారం పెంచడం, అభిరుచిని కల్గించడం, తెలుగు భాషా సాహిత్యం, ఔన్నత్యాలను నేటి తరానికి తెలపాలన్న సంకల్పంతో చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పైనేని తులసినాథం నాయుడు, పుష్ప దంపతులు ముందుకు సాగుతున్నారు. బుధవారం వారు 'ప్రజాశక్తి'తో తమ సాహితి సంస్థ సేవలను పంచుకున్నారు. 2012వ సంవత్సరంలో చిత్తూరు జిల్లా పలమనేరులో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించారు. క్రమం తప్పకుండా ఈ సంస్థ వేలాది కార్యక్రమాలు నిర్వహించి గత అక్టోబర్ నెల 27వ తేదీన పుష్కరోత్సవాన్ని నిర్వహించుకుంది. ఈ సంస్థ ప్రారంభం నాటి నుంచి ప్రముఖ రచయితలు, కవుల జయంతులు, వర్ధం తులు నిర్వహణ, వారి సాహిత్యం గురించి నేటి విద్యార్థు లకు వివరించడం, భాషాదినోత్స వాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి వేలాది మంది చిన్నారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు, రెండు నెలలకోసారి విద్యార్థులకు వ్యాసరచన, పద్యాల పోటీలు నిర్వహించి 50 మందికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, పుస్తకాలు అందిస్తున్నారు. వేమన జయంతి రోజున వేమన పద్య పోటీలు నిర్వహించి వందకు పైగా వేమన పద్యాలు చెప్పగలిగే పిల్లలకు రూ. వెయ్యి, 50 పైగా పద్యాలు చెప్పే పిల్లలకు రూ. ఐదు వందలు చొప్పున వందలాది మంది పిల్లలకు నగదు బహుమతులు అందిస్తున్నారు. అవధానాలు, కవి సమ్మేళనాలు, సాహిత్య చర్చలు, పుస్తకావిష్కరణలు, ప్రసిద్ధ వ్యక్తుల పరిచయాలు, ముఖ్య దినోత్సవాలు, పుస్తక సమీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

స్మారక పురస్కారాలు

పైనేని తులసినాథం నాయుడు తన తండ్రి పైనేని చిన్న బుచ్చి నాయుడు పేరుపై ప్రతి సంవత్సరం ఒక రచయితకు ఐదువేల రూపాయలు నగదుతో పాటు స్మారక పురస్కారాన్ని అందిస్తున్నారు. తన తల్లి పైనేని మునెమ్మ పేరుపై జాతీయ స్థాయిలో కథల పోటీలు నిర్వహించి పదిమందికి స్మారక నగదు పురస్కారాలు అందిస్తున్నారు.

నీతి పద్యాలు పుస్తకాల పంపిణీ

పిల్లలకు పద్యాలు నేర్పించడం ద్వారా వారిలో విలువలను పెంపొందించడానికి వీలవుతుందని భావించి 108 పద్యాలను సేకరించి, వాటికి భావాలను రాసి, జేబులో ఇముడ్చుకునేలా చిన్న పుస్తకంగా ముద్రించి 2017 నుంచి పంచిపెట్టారు. ఉపాధ్యాయులు, పిల్లల్లో వస్తున్న ప్రతిస్పందనను గమనించి విడతలు విడతలుగా ఇప్పటివరకు 1,50,000 పుస్తకాలను ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా పంచిపెట్టారు.

రెండు లక్షల పుస్తకాల పంపిణీ

నీతి పద్యాలు పుస్తకాలు లక్షన్నరతో పాటు మరో యాభై వేల పుస్తకాలు ఈ పుష్కర కాలంలో విద్యార్థులకు, పాఠశాలలకు పంచిపెట్టారు. ఇందులో పెద్దబాలశిక్ష పుస్తకాలు 5 వేలు వున్నాయి. బొమ్మల భారతం, బొమ్మల భాగవతం, బొమ్మల రామాయణం, పంచతంత్ర కథలు, హరికిషన్ కథలు, తెనాలి రామకృష్ణ కథలు, అక్బర్ బీర్బల్ కథలు, నసీరుద్దీన్ కథలు, తెలుగు వ్యాకరణం, జంతువులు చెప్పిన కథలు, అమ్మమ్మ చెప్పిన కథలు, చందమామ కథలు, తులసాకులు, తులసి పుష్పాలు, తులసి రసాలు, జ్ఞాన దీపాలు, నీతిచంద్రిక, దేశభక్తి పాటలు, వివిధ శతకాలు,మొదలైన పుస్తకాలు 50 వేలు వరకు పంచిపెట్టారు. దీనితో రెండు లక్షల పుస్తకాల ఉచిత పంపిణీని పూర్తిచేసుకుని పలువురి ప్రశంసలు అందుకున్నారు.

సొంత కళామందిరం

రూ.30 లక్షల విలువైన తమ సొంత స్థలంలో రూ.20 లక్షలు వెచ్చించి 150 మంది కూర్చునేలా రూ.50 లక్షల విలువైన కళామందిరాన్ని నిర్మించి 2022 జూలైలో ప్రారంభించారు. ఈ కళామందిరంలో మూడేళ్ల వ్యవధిలో 250కి పైగా భాషా సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు.

నైతిక విలువలపై ఉచిత శిక్షణ

వేసవి సెలవుల్లో విద్యార్థులకు తెలుగు భాషా సంస్కృతిపై అవగాహన కలిగించేందుకు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికి ప్రతి సంవత్సరం సెలవుల్లో నెలరోజులపాటు కళామందిరంలో విద్యార్థులకు ఉచిత ప్రత్యేక శిక్షణ

విద్యార్థులకు బహుమతులు అందించిన తులసీనాథంనాయుడు దంపతులు

ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తులసీనాథంనాయుడు

నిర్వహించడం గొప్ప విషయం.

ఇతర రాష్ట్రాలలో తెలుగు భాషా వికాసానికి కృషి

రెండు తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో సైతం తెలుగు విద్యార్థులను తెలుగు భాష పట్ల ఆసక్తి కలిగించేందుకు తెలుగు భాషా సంస్కృతుల గురించి అక్కడి తెలుగు వారికి తెలిసే విధంగా గొప్ప సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహించటం, అక్కడి విద్యార్థులకు ప్రత్యేకంగా మంచి తెలుగు పుస్తకాలు అందించడం, వారి ప్రతిభాపాటవాలను గుర్తించి గౌరవిస్తున్నారు.

బాలోత్సవ్ నిర్వహణ

కొన్ని ప్రముఖ ప్రాంతాలకే పరిమితమైన బాలోత్సవ కార్యక్రమాన్ని మొదట గ్రామీణ రంగంలో పలమనేరు సమీపంలో మిత్రుల సహకారంతో గొప్ప సంకల్పంతో 1500 మంది విద్యార్థులతో పలమనేరులో నిర్వహించటం, అందులో ప్రతిభ కనబరిచిన 200 మంది విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్, పుస్తక బహుమతులు అందించటం, పలమనేరు పరిసర ప్రాంత ప్రజలకు విద్యార్థులకు గొప్ప అనుభూతిని కలిగించింది.

పురస్కారాలు

వీరి భాషా సేవను గుర్తించిన వివిధ సంస్థలు సంస్థ అధ్యక్షులు తులసీనాథం నాయుడుకు పలు పురస్కారాలు, బిరుదులు అందించి వాటి విశిష్టతను చాటుకున్నాయి. బాలబంధు, బాల సాహితీ బంధు, తెలుగు భాషా సేవారత్న, తెలుగు భాషా బంధు, తెలుగు బంధు లాంటి బిరుదులతో పాటు వందలాది పురస్కారాలు అందించారు. గత ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్నారు.

కార్వేటినగరం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ఎం.జనార్ధన్ రాజు

ప్రజాశక్తి -కార్వేటినగరం: కార్వేటినగరం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా మాదిరాజు జనార్ధన్ రాజును నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గాను, కృష్ణాపురం డ్యాం చైర్మన్‌గా, కార్వేటినగరం ఎంపీపీను పనిచేశారు. మండల టిడిపిలో

చాలా సంవత్సరాలు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీంతో జీడి నెల్లూరు ఎమ్మెల్యే వీఎం థామస్ ఆయన పేరు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రాజు మాట్లాడుతూ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకంపై పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ భూ ఆక్రమణపై కొరడా

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు మండలం పి కొత్తకోట పంచాయతీలోని టీకేపల్లి గ్రామంలో అక్రమంగా మట్టి తరలిస్తూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి పాల్పడుతున్న తరుణంలో పూతలపట్టు తహశీల్దారు రమేష్ బాబు బుధవారం దాడులు నిర్వహించి జెసిబిని సీజ్ చేశారు. సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ భూ ఆక్రమణను అడ్డుకుంటున్న తహశీల్దారు రమేష్

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి: ఆర్‌డీవో

ప్రజాశక్తి -కార్వేటినగరం : ఈ నెల 15,16,17,18 తేదీల్లో జరిగే ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సుబ్రహ్మణ్యస్వామి ఎండోమెంట్ ఆలయ ఈవో కృష్ణ, నాయకులను నగరి ఆర్డివో అనుపమ ఆదేశించారు. 15వ తేదీ భరణి కృత్తిక, 16,17,18 పై మూడు రోజులు గ్రామ సభలు నిర్వహిస్తున్నందున మూడు రోజుల తర్వాత తెప్పోత్సవాలు స్కంద పుష్కరణి వద్ద నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణ నాయక్ ఆర్డిఓకు వివరించారు. సులభ దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ లో, కుమారగిరి కొండపై వాహనాలు తిరగకుండా కిందే పార్కింగ్ చేపట్టాలని ఆర్‌డీవో పోలీసుల శాఖను ఆదేశించారు. సుబ్రహ్మణ్య స్వామి తెప్పోత్సవాలు సందర్భంగా స్కంద పుష్కరణి వద్ద 8 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు ఈవో వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగాకుండా పోలీస్ వారు ప్రత్యేక టీంను ఏర్పాటు చేపట్టాలని, ప్రథమ చికిత్స కోసం వైద్య శిబిరాలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఆధ్వర్యంలో భక్తులకు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. తల నీలాలు ఇచ్చే భక్తుల వద్ద నగదు డిమాండ్ ఉండకూడదన్నారు. కొండ

అధికారులకు సూచనలు, సలహాలిస్తున్న ఆర్‌డివో అనుపమ

పరిసర ప్రాంతాల శుభ్రంగా ఉండేలా, విద్యుత్ అధికారులు ఉత్సవాలు అయ్యేంతవరకు పర్యవేక్షణ ఉండాలని ఆర్డిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, రామిశెట్టి రాజశేఖర్ మేలం రవి యాదవ్, వాసవి రెడ్డి జీవో నాగరత్నమ్మ ఏఎస్ఐ మనికృష్ణ, టిడిపి నాయకులు దాసరి గణేష్ రాజేంద్రరెడ్డి శ్రీనివాసులు యాదవ్ హేమంత్ రెడ్డి ఎండోమెంట్ సిబ్బంది గోవర్ధన్ గిరి జగదీష్ బాలకృష్ణ పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి -కార్వేటినగరం : స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ విద్యా సంస్థల్లో శ్రీలక్ష్మి నరసింహ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని, క్రమ శిక్షణతోనే ఉన్నత విద్య లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని కళాశాల కరస్పాండెంట్ ధనంజయ రెడ్డి తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డైరెక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వెంకటేష్, పురుషోత్తం ప్రిన్సిపాల్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ దుర్గాభవాని, లెక్చరర్స్ పాల్గొన్నారు.

వైసిపి మండల కమిటీ ఎంపిక

ఏ మంజునాథరెడ్డి

ప్రజాశక్తి -గంగవరం: గంగవరం మండ లం వైసిపి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆ పార్టీ నాయకులు బుధవారం తెలిపారు. మండల వైస్ ప్రెసిడెంటుగా ఏ మంజు నాథరెడ్డి, వి శంకర్‌తో పాటు నలుగురు జనరల్ సెక్రటరీలు, ఐదుగురు సెక్రటరీలు, 38 మంది కమిటీ మెంబర్లుగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. అధిష్టానం తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి నందుకు శక్తి వంచన లేకుండా పార్టీకి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. పదవి వచ్చేందుకు కారకులైన మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మన భూమిని.. మనమే కాపాడుకుందాం..

యుగంధర్, జన విజ్ఞాన వేదిక

ఈ భూమిపై ఖండాలు, సముద్రాలు, కొండలు, కోనలు, చెట్లు చేమలు, నదులు సరస్సులు చెరువులు,అడవులు పట్టణాలు పల్లెలు, పక్షులు కీటకాలు పురుగులు, జంతువులు మనుషులు ఇవన్నీ ఎలా సాధ్యమయ్యాయి.? ఎలా అంటే కేవలం భూమిపై మాత్రమే ప్రాణి నివాసానికి తగిన వాతావరణం ఏర్పడింది కాబట్టి. మన పాలపుంత గెలాక్సీలో ఉన్న వందల కోట్ల నక్షత్రాల సమూహంలో, మనం ఉన్న ఈ సూర్య మండలంలో, నవ గ్రహాలలో భూమి ఒక్కటే ఈ విధమైన వాతావరణాన్ని కలిగి ఉంది. అందుకు మనం సంతోషిస్తామా? లేక ఈ భూమికి జరుగుతున్న హాని గురించి బాధపడతామా? భూమికి హానా? ఏమిటి? ఎలా? ఎందుకు? అని మీరు ఆశ్చర్యపోవచ్చు. నిజంగానే భూమికి హాని జరుగుతోంది. జీవులు మొదట సముద్రాలలో పుట్టాయి కదా. కానీ ఈరోజు సముద్రాలే కష్టాల్లో ఉన్నాయి. సముద్రంలోకి ఫ్యాక్టరీల నుండి పట్టణాల నుండి కలుషితం అయిన నీటిని విడుదల చేయడం వల్ల సముద్రాల పరిస్థితి దారుణంగా ఉంది. చేపల ఆహారం విషపూరితం అవుతోంది. దీంతో చేపలు చనిపోతున్నాయి. మొత్తం ఆహారచక్రం దెబ్బతింటోంది. చెట్లు తగ్గిపోవడంతో భూమి ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అధిక ఉష్ణోగ్రతలు కారణంగా వ్యవసాయ భూములు ఎడారిగా మారిపోతాయి. ఆహారఉత్పత్తి చాలా తగ్గిపోతుంది. అధిక వేడి వల్ల చెట్లు చేమల ఆకులు రాలిపోతాయి. పంటల దిగుబడి, పండ్ల దిగుబడి తగ్గిపోతుంది. హిమ ఖండాలు కరిగిపోతాయి. ప్రాణికోటిలో ఎన్నో రకాలు ప్రపంచం నుండి మాయమవుతాయి. తమ ఆహారం కోసం ఇతర జంతువులను నమ్ముకున్న ప్రాణులు నశించిపోతాయి. ఉష్ణోగ్రత పెరిగిన కారణంగా ఈగలు, దోమలు పెరిగిపోతాయి. రకరకాల వ్యాధులు వస్తాయి. మరి ఇవన్నీ చూస్తూ మన ఊరుకోవాలా. ప్రతి ఒక్కరూ ఈ ప్రమాదం నుంచి వేడెక్కుతున్న భూమిని కాపాడుకోవాలి. ప్రపంచంలో తొలిసారిగా పర్యావరణం కోసం ఈ భూమిని కాపాడడం కోసం, 1992లో రియో డి జెనిరోలో ప్రపంచ దేశాల శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఆ మహాసభలో వేగంగా కలుషితమవుతున్న భూమి గురించి చర్చించారు. ప్రపంచ దేశాలు కాలుష్యాన్ని అరికట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సంవత్సరం "జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా" జరుపుతూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రపంచ దేశాలన్నీ కూడా ఈ స్ఫూర్తికి నిలబడి కాలుష్యాన్ని నివారించాలి. విచ్చలవిడి పారిశ్రామిక అభివృద్ధిని ఆపాలి. రవాణాకు ఉపయోగించే డీజల్, పెట్రోల్ లాంటి ఇంధనాలు తగ్గించుకోవాలి. దీనివల్ల కార్బన్ సహా ఉష్ణవాయువుల పరిమాణాన్ని తగ్గించవచ్చు. బొగ్గు విద్యుత్తు కేంద్రాలలో విద్యుత్ ఉత్పాదనకు నేలబొగ్గను ఎక్కువగా వాడుతారు. అందువల్ల విలాస జీవితానికి ఉపయోగపడే విద్యుత్ వినియోగ వస్తువులను తగ్గించుకోవాలి. ఇంట్లో వాడే బల్బుల్లో కూడా మనము మార్పులు చేసుకోవాలి. తక్కువ విద్యుత్తుతో ఎక్కువ కాంతిని ఇచ్చే బల్బులు వాడాలి. అనవసరంగా ఫ్యానులు, దీపాలు ఉపయోగించరాదు. దీనివల్ల మనము వ్యక్తిగతంగా కూడా భూమి ఉష్ణోగ్రతను తగ్గించవచ్చును. మోటర్ బైకులు, కార్లు బదులుగా ప్రభుత్వాలు ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా నిర్వహించాలి. మనం కూడా అవసరమైతే తప్ప వేరే సమయాల్లో టూవీలర్లను వాడేది తగ్గించుకోవాలి.

వృక్షో రక్షతి రక్షితః

వ్యవసాయంలో ఎక్కువగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించాలి. ఇవి నేలకు, మనుషులకు కీడు చేయడమే కాక భూమిని కూడా వేడెక్కిస్తాయి. కనుక ప్రకృతిసిద్ధమైన సేంద్రియ వ్యవసాయానికి మనము అలవాటు పడాలి. దీని వల్ల భూమి ఉష్ణోగ్రత తగ్గించవచ్చు. ఎక్కువ చెట్లను నాటాలి. చిన్న ఇల్లు అయినా చెట్లు నాటి పెంచాలి. దీని వల్ల ప్రాణవాయువు లభిస్తుంది. ప్లాస్టిక్, పాలిథిన్ వేడిని పెంచుతాయి కదా. వాటి యొక్క వాడకాన్ని బాగా తగ్గించాలి. ఉన్న అడవులను కాపాడుకోవాలి. కొత్త అడవులను పెంచాలి. బయో డీజిల్, సౌరశక్తి, గాలి మరల విద్యుత్తు లాంటిది అభివృద్ధి చేయాలి. మన పాఠశాలలో చిత్తు కాగితాలను సేకరిస్తాం. విరిగిపోయిన, అయిపోయిన ప్లాస్టిక్ పెన్నులు, వస్తువులను సేకరిద్దాం. వీటన్నిటిని రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడొచ్చు. స్కూల్లో మొక్కలను నాటి వాటికి నీళ్ల పోసి పెంచాలి.